

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్థాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -171 పేజీలు - 8 వెల ₹03/- మంగళవారం 29 సెప్టెంబర్ 2026

యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ..

అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనల అమలుకు మార్గం సుగమం

రూ.2,000 దాటిన మర్చంట్ చెల్లింపులపై మాత్రమే ఈ ఛార్జీ వర్తింపు

సాధారణ, వ్యక్తిగత లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని స్పష్టత

ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలని కేంద్రం, ఆర్‌బీఐకి కోర్టు నోటీసులు

2లో.



ప్రమాదకర పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్రం నిషేధం

మనుషులు, జంతువుల ఆరోగ్యానికి ప్రమాదకరమని వెల్లడి

నిషేధ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం

ఈ విషానికి విరుగుడు లేకపోవడమే ప్రధాన ఆందోళన

2లో.




ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

రూ. 50 లక్షల ఈడీ అటాచ్‌మెంట్‌ను రద్దు చేసిన అప్పిలేట్ ట్రైబ్యునల్

డబ్బు ఏసీబీ అధీనంలో ఉన్నందున జప్తు చెల్లదని తీర్పు

రేవంత్ రెడ్డి సహా మరో ముగ్గురికి అనుకూలంగా ఉత్తర్వులు



ఢిల్లీ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

2015 నాటి సంచలనాత్మక 'ఓటుకు నోటు' కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారీ ఊరట లభించింది. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జారీ చేసిన రూ. 50 లక్షల ఆస్తుల జప్తు (అటాచ్‌మెంట్) **మిగతా 2లో...**

రూ.11 వేల కోట్లతో పల్లె పండుగ

నేడు పల్లె పండుగ 3.0 కి శ్రీకారం

నెల్లూరు జిల్లా ఉదయగిరిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

అమరావతి, **సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)**

పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభివృద్ధివెలుగులు నింపనుంది. పల్లె పండుగ 3.0కు శ్రీకారం చుట్టనుంది.ఇందులో భాగంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో భారీఎత్తున అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టనున్నారు. మంగళవారం నెల్లూరు జిల్లా ఉదయగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ పనులుప్రారంభం కానున్నాయి. గ్రామాల్లో రూ. 2,700 కోట్ల వ్యయంతో6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరగనుంది. రూ.7,550కోట్ల వ్యయంతో 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులను చేపట్టనుంది. రూ.300 కోట్లతో పాడి రైతుల కోసం 22,000 మినీ గోకులాలనుప్రభుత్వం నిర్మించనుంది. మరో రూ.7,550 కోట్ల వ్యయంతో 9,500కిలోమీటర్ల బీటీ రోడ్ల పనులకు అంకురార్పణ చేయనున్నారు. **మిగతా 2లో...**



గుజరాత్ వర్సెస్ దేశం

కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు, గుజరాత్ వర్సెస్ దేశం అని వ్యాఖ్య

ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ

రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్

తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ



హైదరాబాద్ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. **మిగతా 2లో...**



2లో.

నాలుగేళ్లు చదివితేనే స్థానికత

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన

స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం

రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

సీఐ అలీ మృతిలో కొత్త కోణం..

విజయవాడ సీఐ షేక్ అహ్మద్ అలీ మృతిపై అనుమానాస్పద మృతిగా కేసు

నిరసనకారులు తోయడం వల్లే ఆయన కిందపడ్డారని కానిస్టేబుల్ ఫిర్యాదు

కింద పడ్డాకే శ్వాస ఇబ్బందులు తలెత్తి గుండెపోటు వచ్చిందని వెల్లడి

కానిస్టేబుల్ సుధాకర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

విజయవాడ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

విజయవాడలో బందోబస్తు విధుల్లో అస్వస్థతకు గురై మరణించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) షేక్ అహ్మద్ అలీ (54) మృతి కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇది సహజ మరణం కాదని, తోపులాటలో ఆయన కిందపడిపోవడమే మృతికి కారణమని తోటి సిబ్బంది ఆరోపించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. **మిగతా 2లో...**



అక్రమ ధర్నాలు, ఒత్తిళ్లు సహించేది లేదు

సచివాలయ ఉద్యోగుల డిమాండ్లపై మంత్రి స్వామి



ఉద్యోగులను వైఎస్ జగన్ రెచ్చగొడుతున్నారని మంత్రి స్వామి ఆరోపణ

నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టీకరణ

రెండు క్యాజువల్ లీవులకు ఉన్నతాధికారుల అనుమతి అవసరం లేదన్న మంత్రి

అమరావతి, **సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)**

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇప్పటికే 15 వేల మందికి పైగా ప్రమోషన్లు ఇచ్చామని, సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర మంత్రి డీఎన్‌బీవీ స్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అక్రమంగా ధర్నాలు చేస్తే సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.

సోమవారం అమరావతిలో మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల ఆందోళనలపై ప్రభుత్వ వైఖరిని వెల్లడించారు. గత ప్రభుత్వం సరైన సర్వీస్ రూల్స్ లేకుండా నోటిఫికేషన్లు ఇచ్చిందని, తమ ప్రభుత్వం వాటిని సరిదిద్దిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సచివాలయ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించినట్లు వివరించారు. **మిగతా 2లో...**

భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో పంట నష్టం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండంతో ఏపీలో పంటలకు తీవ్ర నష్టం

44,029 హెక్టార్లలో వ్యవసాయ, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అంచనా

రాష్ట్రవ్యాప్తంగా 2,405 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం

రోడ్ల పునరుద్ధరణకు సుమారు రూ.1,498 కోట్లు అవసరమని ప్రభుత్వం వెల్లడి

పంట నష్టాన్ని పక్కాగా అంచనా వేయాలని అధికారులకు మంత్రుల ఆదేశాలు



అమరావతి, **సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా **మిగతా 2లో...**



372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్..

'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో 372 మందికి పట్టాల పంపిణీ

కుంచనపల్లిలో లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మంత్రి లోకేశ్

అమరావతి, **సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్నికల హామీ మేరకు దీర్ఘకాలిక సమస్యకు లోకేశ్ పరిష్కారం

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. **మిగతా 2లో...**

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

అక్రమ ధర్నాలు, ఒత్తిళ్లు సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి

దీనిలో భాగంగా రెండు క్యాజువల్ లీవులను ఉన్నతాధికారుల అనుమతి లేకుండా వాడుకునే వెసులుబాటు కూడా కల్పించామని చెప్పారు.ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనల వెనుక ఎవరున్నారనే దానిపై విచారణ జరుపుతామని చెబుతూనే, ఈ ఆందోళనలకు జగనే కారణమని మంత్రి స్వామి ఆరోపించారు. "గతంలో రూ.15,000 జీతానికి రెండేళ్లు పనిచేసినప్పుడు నిరసన తెలపని వారు, ఇప్పుడు ఎందుకు ఆందోళన చేస్తున్నారని ప్రశ్నించారు. గత పీఆర్సీలో వీరిని ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు?" అని నిలదీశారు.కొన్ని డిమాండ్లపై మంత్రి స్పష్టత ఇచ్చారు. నోషనల్ ఇంక్రిమెంట్లు ఎవరికీ ఇవ్వడం సాధ్యం కాదని, కాబట్టి సచివాలయ ఉద్యోగులకు కూడా ఇవ్వలేమని తేల్చిచెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగానే చూస్తున్నామని, గత ప్రభుత్వం నియమించిందన్న వివక్ష తమకు లేదని అన్నారు. వారి కోసం ప్రత్యేకంగా ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేసిందే తమ ప్రభుత్వమని గుర్తుచేశారు. వారి సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, అయితే ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

నాలుగేళ్లు చదివితేనే స్థానికత

తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

ఢిల్లీ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది.జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది.

ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది.ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

మొదటిపేజీ తరువాయి

ఉత్తర్వులను అప్పిలేట్ ట్రైబ్యునల్ రద్దు చేసింది. రేవంత్ రెడ్డితో పాటు ఈ కేసులోని ఇతర నిందితులకు కూడా అనుకూలంగా ఈ తీర్పు వెలువడింది.జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 14న ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసులో స్వాధీనం చేసుకున్న రూ. 50 లక్షల నగదును ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సీజ్ చేసి, ట్రయల్ కోర్టులో జమ చేసిందని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ట్రైబ్యునల్, వివాదాస్పద నగదు ఇప్పటికే కోర్టు అధీనంలో ఉన్నప్పుడు, దానికి సమానమైన మరో మొత్తాన్ని మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జప్తు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. నిందితులు ఆ ఆస్తులను బదిలీ చేసే అవకాశం లేనందున ఈడీ అటాచ్‌మెంట్ అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.2015లో రేవంత్ రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, ఎమ్మెల్సీ ఎన్నికల వేళ ఈ కేసు నమోదైంది. నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ. 5 కోట్ల ఒప్పందంలో భాగంగా రూ. 50 లక్షల అడ్వాన్స్ ఇవ్వజూపారనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఆ రూ.50 లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ తెలిపింది. ఈ ఏసీబీ కేసును ఆధారంగా చేసుకునే ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసి ఆస్తులను అటాచ్ చేసింది. ఈడీ అటాచ్‌మెంట్‌ను ఖరారు చేస్తూ 2022లో వెలువడిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, రుద్ర శివకుమార్, ఉదయ్ సింహా, బిషప్ హ్యారీ సెబాస్టియన్ అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా వారికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

గుజరాత్ వర్సెస్ దేశం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

రూ.11 వేల కోట్లతో పల్లె పండుగ

మొదటిపేజీ తరువాయి

అలాగేరూ. 225 కోట్ల వ్యయంతో ఉద్యానవన శాఖ ద్వారా 50,000 ఎకరాల్లోతోటల పెంపకం, రూ.110 కోట్ల వ్యయంతో 1,000 కిలోమీటర్ల మేజిక్‌డ్రెయిన్ల నిర్మాణంకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.రూ. 200 కోట్లతో బస్ షెల్టర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, రచ్చబండలు తదితర పనులకు ప్రభుత్వం ప్రారంభోత్సవాలు చేయనుంది.మొత్తం రూ.11,085 కోట్లతో కేంద్ర వాటాగా రూ.5,391 కోట్లు, రాష్ట్ర వాటా రూ.5,694 కోట్లు ఖర్చు చేయనుంది. వీబీ-జీ రామ్ జీకింద రూ.1,750 కోట్లు, గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కింద రూ.3,800కోట్లు, నాబార్డ్, సాస్కీ, ఇతర నిధులతో రూ.2,000 కోట్లతో పనులనుప్రభుత్వం చేపట్టనుంది.ఇదిలా ఉండగా పల్లె పండుగ 1.0 కింద 4 వేల కి.మీ సిసి రోడ్లు,22,514 పశువులషెడ్లు, 21,000 వ్యవసాయ పంట కుంటలు, 64 వేలఎకరాల్లో ఉద్యాన పంటల పెంపకం పంచాయతీ రాజ్ అండ్ రూరల్‌డెవలప్మెంట్ శాఖ ఇప్పటికే చేపట్టింది. అలాగే పల్లె పండుగ 2.0 కిందరూ. 2,500 కి.మీ సీసీ రోడ్లు, 8 వేల 300 కి.మీ బీటీ రోడ్లు, 15750పశువుల షెడ్లు, 15,500 పశువుల నీటి తొట్టెలు, 86 వేల వ్యవసాయకుంటలు, 82 వేల వ్యక్తిగత సోక్ పిట్లు, 32 కి.మీ మ్యాజిక్ డ్రైన్లునిర్మాణం పూర్తి చేసింది.తాజాగా పల్లె పండుగ 3.0 కింద రూ.11,085 కోట్లతో గ్రామీణప్రాంతాల్లో భారీ ఎత్తున పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిపల్లెల్లో ప్రగతి వెలుగులు నింపనుంది.

స్టార్‌షిప్ చరిత్రాత్మక ప్రయోగం.. భూమి మీదుగా భూమి చుట్టూ 6 సార్లు ప్రదక్షిణ!

ఢిల్లీ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

ప్రపంచ ప్రఖ్యాత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'స్పేస్‌ఎక్స్' మరో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. ఆ సంస్థ అభివృద్ధి చేసిన భారీ స్టార్‌షిప్ రాకెట్‌ను తొలిసారిగా కక్ష్యలోకి పంపనుంది. 'ఫ్లైట్ 14'గా వ్యవహరిస్తున్న ఈ ప్రయోగం ఈరోజు (సోమవారం, సెప్టెంబర్ 28) భారత కాలమానం ప్రకారం సాయంత్రం ప్రారంభం కానుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఈ ప్రయోగం నిర్దేశిత సమయానికే జరగనుంది.ఈ ప్రయోగంలో భాగంగా స్టార్‌షిప్ భూమికి సుమారు 275 కిలోమీటర్ల ఎత్తులో ఆరుసార్లు పరిభ్రమించనుంది. ఈ ప్రయాణ క్రమంలో ఇది భారతదేశం మీదుగా కూడా వెళుతుందని అంచనా వేస్తున్నారు. దాదాపు 10 గంటల పాటు సాగే ఈ యాత్ర ముగింపులో, స్టార్‌షిప్ చిలీకి పశ్చిమ దిశలో పసిఫిక్ మహాసముద్రంలో సురక్షితంగా ల్యాండ్ (స్ప్లాష్‌డౌన్) అవుతుంది. ఇప్పటివరకు జరిగిన ప్రయోగాలన్నీ సబ్-ఆర్బిటల్ స్థాయిలోనే సాగగా, పూర్తిస్థాయి కక్ష్యలోకి (ఆర్బిటల్) పంపిస్తున్న తొలి ప్రయోగం ఇదే కావడం విశేషం.

యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ..

ఢిల్లీ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)



ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే నిర్దిష్ట లావాదేవీలపై 0.4% ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అక్టోబర్ 15 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వాటిని నిలిపివేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై నేడు విచారణ చేపట్టింది. ఈ నిర్ణయంతో షెడ్యూల్ ప్రకారమే కొత్త ఛార్జీల అమలుకు మార్గం సుగమమైంది.

ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సహా ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ముఖ్యంగా ఈ కొత్త ఛార్జీల విధింపునకు గల ప్రాతిపదికను వివరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని కోరింది.

కొత్త నిబంధనల ప్రకారం ఛార్జీల స్వరూపం

సెప్టెంబర్‌లో జారీ చేసిన నోటిఫికేషన్ల ప్రకారం, వ్యక్తుల నుంచి వ్యాపారులకు (పీ2పీ) చేసే రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై 0.4% 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు గరిష్ఠంగా రూ.300 ఛార్జీ ఉంటుంది. అయితే, ఈ ఛార్జీల ప్రభావం సాధారణ వినియోగదారులపై ఎక్కువగా ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఎవరికి మినహాయింపు?

వ్యక్తుల మధ్య (పీ2పీ) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు.

వ్యాపారులకు చేసే రూ.2,000 లోపు చెల్లింపులు పూర్తిగా ఉచితం.

యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు సున్నా-ఎండీఆర్ నిబంధన వర్తిస్తుంది.

అత్యావసర సేవలకు ఫ్లాట్‌గా రూ.5, క్యాపిటల్ మార్కెట్ లావాదేవీలకు 0.02% చొప్పున తక్కువ ఛార్జీలు వర్తిస్తాయి.

ఇది పన్ను కాదు, సెటిల్‌మెంట్ ఫీజు: కేంద్రం

కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ కొత్త ఛార్జీల వల్ల దాదాపు 96% మర్చంట్ లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే పన్ను కాదని, కేవలం పేమెంట్ సిస్టమ్‌లో భాగమైన ఒక సెటిల్‌మెంట్ ఫీజు మాత్రమేనని స్పష్టం చేశారు.

ఈ ఛార్జీలు నేరుగా వినియోగదారుల నుంచి వసూలు చేయరని ఆయన వివరించారు. ప్రస్తుతం స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ, కేంద్రం ఇచ్చే వివరణ అనంతరం సుప్రీంకోర్టు ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోనుంది

సీఐ అలీ మృతిలో కొత్త కోణం..

మొదటిపేజీ తరువాయి

కానిస్టేబుల్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

తోపులాట వల్లే మరణం?

విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ అలీని ఆందోళనకారులు నెట్టేశారని, ఈ తోపులాటలో ఆయన కిందపడిపోయారని కానిస్టేబుల్ సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కిందపడిన తర్వాత ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయని, ఆ తర్వాతే గుండెపోటుకు గురయ్యారని తెలిపారు. ఈ ఫిర్యాదుతో సీఐ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన జరిగిన తీరుపై విచారణ ప్రారంభించారు.

అంతకుముందు ఏం జరిగిందంటే..

ఆదివారం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసనల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచే సీఐ అలీ విధుల్లో ఉన్నారు. ధర్నాచౌక్/అలంకార్ సెంటర్ వద్ద విధుల్లో ఉండగా, ఆయనకు స్వల్పంగా ఛాతీలో నొప్పి వచ్చింది. వెంటనే సూర్యారావుపేటలోని ఓ ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకున్నారు. అక్కడ కాస్త ఉపశమనం లభించడంతో తిరిగి విధుల్లో చేరారు.

అలంకార్ సెంటర్ వద్ద సుమారు 10 నిమిషాల పాటు నిలబడిన తర్వాత ఆయన మరోసారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సిబ్బంది ఆయన్ను జీపులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే స్పృహ కోల్పోయారు. ఆయన్ను ఆంధ్ర హార్ట్ అండ్ బ్రెయిన్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ప్రస్తుతం కానిస్టేబుల్ ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు ఈ కేసును కొత్త కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో అక్కడి పరిస్థితులు, తోపులాట వాస్తవాలు, సీసీటీవీ ఫుటేజీ వంటి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

ప్రమాదకర పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్రం నిషేధం

ఢిల్లీ సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)

ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన కలుపు సంహారకాల్లో (హెర్బిసైడ్) ఒకటైన పారాక్వాట్ డైక్లోరైడ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. మానవులు, మూగజీవాల ఆరోగ్యానికి ఇది తీవ్ర ముప్పుగా పరిణమిస్తోందని నిపుణుల కమిటీ నిర్ధారించడంతో ఈ కీలక నిర్ణయం వెలువడింది. ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో పారాక్వాట్‌ను నియంత్రించిన సుమారు 70 దేశాల జాబితాలో భారత్ కూడా చేరినట్లయింది.ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్, 1968 నిబంధనల ప్రకారం, నిపుణుల కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీల సిఫార్సుల మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఆదేశాల ప్రకారం పారాక్వాట్ డైక్లోరైడ్‌కు సంబంధించిన కొత్త రిజిస్ట్రేషన్లను తక్షణమే నిలిపివేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను కూడా రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. సదరు సర్టిఫికెట్లను వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ నిషేధాజ్ఞలను పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది.

ఎందుకీ నిషేధం?

పారాక్వాట్ డైక్లోరైడ్ అత్యంత విషపూరితమైన రసాయనం. దీనిని స్వల్ప మోతాదులో తీసుకున్నా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది. దీనికి నిర్దిష్టమైన విరుగుడు లేకపోవడం వైద్య రంగంలో పెను ఆందోళన కలిగించే అంశం. ఈ రసాయనం ప్రధానంగా ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపి, 'పల్మనరీ ఫైబ్రోసిస్' వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది.

ఈ కలుపు సంహారకంపై నిషేధం విధించాలని శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, పర్యావరణవేత్తలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, దేశంలో 2024లో పురుగుల మందుల కారణంగా సుమారు 34,000 మంది మరణించారు (వీటిలో ఆత్మహత్యలు, ప్రమాదవశాత్తు జరిగిన మరణాలు ఉన్నాయి). ఈ తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం, ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

భారీ వర్షాలకు ఏపీలో 44 వేల హెక్టార్లలో పంట నష్టం

మొదటిపేజీ తరువాయి

వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతినగా, వేల కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో పంటలు, మౌలిక సదుపాయాలకు కలిపి రూ.1,500 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

పంట నష్టంపై పక్కాగా లెక్కలు తీయాలి: మంత్రి అచ్చెన్నాయుడు

భారీ వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల ప్రాథమిక నివేదికల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు.

వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం, 190 మండలాల్లోని 1,229 గ్రామాల్లో సుమారు 71,796 మంది రైతులు పంట నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు 19 మండలాల్లో 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల నష్టాన్ని అంచనా వేశారు. ఇక ఉద్యాన శాఖ అంచనాల ప్రకారం, 14 జిల్లాల్లోని 89 మండలాల్లో 5,777 మంది రైతులకు చెందిన 1,734 హెక్టార్ల పంటకు నష్టం వాటిల్లింది. ఇందులో 445 హెక్టార్ల మేర నష్టాన్ని అంచనా వేయగా, మిగిలిన ప్రాంతంలో లెక్కింపు కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నష్ట అంచనాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సమగ్రంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

రోడ్ల పునరుద్ధరణకు రూ.1498 కోట్లు: మంత్రి బీసీ

మరోవైపు, వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,405 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటి పునరుద్ధరణకు సుమారు రూ.1,498.30 కోట్లు అవసరమవుతాయని వెల్లడించారు. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 412 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 36 చోట్ల రోడ్లు కొట్టుకుపోగా, 9 చోట్ల గండ్లు పడ్డాయని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతాల్లో వెంటనే తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేశామన్నారు. దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు రూ.162.09 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.1,336.83 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారని మంత్రి వివరించారు. త్వరలోనే దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు.

372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల

మొదటిపేజీ తరువాయి

'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్యను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారం కోసం సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల దశాబ్దాల కలను నెరవేరుస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు రెండు విడతలుగా పట్టాల పంపిణీ పూర్తి చేశారు. తొలి విడతలో 3,002 మందికి, రెండో విడతలో 2,634 మందికి పట్టాలు



అందజేశారు. ఈ రెండు విడతల్లో కలిపి సుమారు రూ. 2 వేల కోట్ల విలువైన భూములకు ఉచితంగా శాశ్వత హక్కులు కల్పించారు.

అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

కుక్క కాటుపై అప్రమత్తతే రేబిస్ నివారణకు తొలి అడుగు

రేబిస్ నివారణకు సకాలంలో టీకాలు తీసుకోవాలి: జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)
ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నర్సింగ్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రేబిస్ వ్యాధి నివారణ, కుక్క కాటు అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 1885లో లూయీ పాశ్చర్ తొలిసారిగా రేబిస్ నిరోధక టీకాను అభివృద్ధి చేశారని తెలిపారు. ఆయన చేసిన ఆవిష్కరణ నేటికీ రేబిస్ నుంచి మానవాళిని రక్షించడంలో కీలకంగా ఉపయోగపడుతోందన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



రేబిస్ వ్యాధి ప్రధానంగా కుక్క కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని వివరించారు. కుక్కలు, పిల్లులు, నక్కలు, తోడేళ్లు, కోతులు, గబ్బిలాలు వంటి జంతువుల ద్వారా కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందన్నారు. రేబిస్ సోకిన వ్యక్తులు, జంతువుల్లో ప్రవర్తనలో మార్పులు, విచక్షణారహితంగా దాడి చేసే స్వభావం కనిపించవచ్చని, అనంతరం పక్షవాతం, నాడీ వ్యవస్థ నిర్వీర్యం వంటి సమస్యలతో ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని తెలిపారు.
రేబిస్ వ్యాధికి గురైన తర్వాత చికిత్స కంటే ముందస్తు నివారణే అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు కుక్క కాటు అనంతరం నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రేబిస్ నిరోధక టీకాలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్ యాదవ్, యానిమల్ బైట్ సిబ్బంది, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నేడే విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు

గ్రామాల్లో పర్యటించిన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు







చిప్పగిరి, సెప్టెంబర్, 28,(రిపబ్లిక్ న్యూస్) చిప్పగిరి మండలంలో సోమవారం సోసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు ప్రతి గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ అవగాహన కల్పించారు, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించానని సెప్టెంబర్ 29 మంగళవారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సభ్యుల ఎంపిక జరుగుతుందని, మధ్యాహ్నం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రభాకర్, బోగేస్ స్వామి, జనార్దన్ స్వామి, జయన్న ,తదితరులు పాల్గొన్నారు.

జాషువా సాహిత్యం సామాజిక చైతన్యానికి ప్రతీక

సమానత్వం, మానవత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన రచనలు నేటికీ స్ఫూర్తిదాయకం



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)
క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని కేవీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహాకవి గుర్రం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. భారతి, ముఖ్య అతిథులు ఎలమర్తి రమణయ్య, బెలడోన కృష్ణమూర్తి తదితరులు జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు.
తెలుగు సాహిత్యంలో సామాజిక చైతన్యం, సమానత్వం, మానవతా విలువలను పెంపొందించడంలో గుర్రం జాషువా విశిష్ట సేవలు అందించారని వక్తలు పేర్కొన్నారు.



సమాజంలోని అణగారిన వర్గాల బాధలను తన రచనల ద్వారా ప్రతిబింబించడంతో పాటు, సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారని తెలిపారు.
జాషువా రచించిన 'గబ్బిలం', 'ఫిరదౌసి' వంటి ప్రముఖ రచనలు తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచాయని, ఆయన సాహిత్య స్ఫూర్తి నేటి తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమానత్వం, మానవత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని



పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వి. రంగారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. పరిమళాదేవి, అకడమిక్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆరతి చక్ర, సాహితీవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వక్తృత్వ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు.

విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ పట్టణం లోని వై పి పి ఎమ్ ఉన్నత పాఠశాల లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ వీరుడు షహీద్ భగత్ సింగ్ జయంతి మరియు నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని వైపిపీఎం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పూరి చర్ల వీర రాఘవయ్య తెలుగు పండిట్ వెంకట రమేష్ సోషల్ పండిత్ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులతో కలిసి భగత్ సింగ్ గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాల అర్పించి షహీద్ భగత్ సింగ్ అమర్ రహే భారత్ మాతాకీ జై గుర్రం జాషువా కి జై అంటూ నినాదాలతో దేశభక్తితో స్ఫూర్తిగా నిలిచారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ ఆత్మ బలిదానం ప్రేరణ యువతలో స్వాతంత్ర్య కాంక్ష రగిలించింది దేశభక్తికి పోరా పోరాటానికి నిలువెత్తు రూపం భగత్ సింగ్ నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా తన రచనల ద్వారా పద్యాల ద్వారా సమాజంలో సందేశాన్ని నింపిన గొప్పకవి ప్రజల నాలుకలపై జీవించిన సుకవి వారిద్దరి ఆశయ సాధన కర్తవ్యం గా విద్యార్థులు భారతదేశంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సందేశాన్ని ఇచ్చారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 128 ఫిర్యాదులు

చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ స్వయంగా వినతులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 128 ఫిర్యాదులు అందగా, వాటిపై త్వరితగతిన స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.
ఫిర్యాదుల్లో పోస్టల్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ముగ్గురి వద్ద నుంచి రూ.18 లక్షలు తీసుకుని మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని దిన్నదేవరపాడుకు చెందిన వెంకట సుబ్బారెడ్డి ఫిర్యాదు చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వేలో జాబ్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నకిలీ గుర్తింపు కార్డులు, ఇంటర్వ్యూ లేఖలు ఇచ్చి రూ.4



లక్షలు తీసుకుని మోసం చేసిన మహిళపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలానికి చెందిన రవితేజ, జయచంద్ర ఫిర్యాదు చేశారు.
అలాగే 2021లో మరణించిన తన తండ్రితో 2024లో మాట్లాడినట్లు, నోటీసులు ఇచ్చినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి, తనకు తెలియకుండా రూ.12 లక్షల విలువైన 2 ఎకరాల 30 సెంట్ల భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఉయ్యాలవాడకు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు.
ఆస్పరి మండలం ముత్తకూరు గ్రామానికి చెందిన రమేష్, శాంతా హెల్పింగ్ మిషన్ అనాథాశ్రమానికి వివిధ కంపెనీల నుంచి రూ.30 నుంచి రూ.40 లక్షల వరకు నిధులు ఇప్పిస్తామని చెప్పి రూ.8 లక్షలు తీసుకుని మోసం చేసిన కదిరికి చెందిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.
పెద్దకడబూరు మండలం మురవణి గ్రామానికి చెందిన పద్మ, ఇంటి ముందు ఖాళీ స్థలం ఉన్నప్పటికీ మరుగుదొడ్డి నిర్మించుకోకుండా పక్కింటి వ్యక్తి గొడవలు సృష్టిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కర్నూలు చిదంబరరావు వీధికి చెందిన అనురాధ, అత్యవసర అవసరాల కోసం రూ.45 వేలు అప్పుగా తీసుకున్న సమయంలో పూచీకత్తుగా ఇచ్చిన 5 తులాల బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా మోసం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, మస్తాన్ వలి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీ డి పి నాయకుడు మృతి
నివాళులు అర్పించిన భూమా జగత్ విఖ్యత్ రెడ్డి





ఆళ్లగడ్డ సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్ రుద్రవరం మండలం చిన్న కంభలూరు గ్రామానికి చెందిన భూమా కుటుంబ అభిమాని జంగా చంద్రశేఖర్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం ఆక్షిడెంట్ లో మరణించడం జరిగింది ఆ రోజు భూమా విఖ్యత్ రెడ్డి అందుబాటులో లేనందున ఈ రోజు చిన్నకంబలురు గ్రామానికి వెళ్లి చంద్రశేకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళల మీకు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇవ్వడం జరిగింది.అనంతరంమందలూరు గ్రామానికి చెందిన భూమా కుటుంబ అభిమాని చింతల జ్ఞానముత్తు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలిసి మందలూరు వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

గుత్తం జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్‌బాబు



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)మహాకవి, సామాజిక చైతన్యవాది గుత్తం జాషువా ఆశయాలను నేటి తరానికి అందిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం. సుధాకర్‌బాబు అన్నారు.కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కళా వెంకట్రావు భవన్‌లో గుత్తం జాషువా 131వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్‌బాబు మాట్లాడుతూ.. జాషువా తన రచనల ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ప్రశ్నించారని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, మానవతా విలువల కోసం తన సాహిత్యాన్ని సామాజిక ఉద్యమంగా మలిచారని పేర్కొన్నారు.సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష మాట్లాడుతూ జాషువా రచించిన 'గబ్బిలం' వంటి సాహిత్య రచనలు సామాజిక చైతన్యానికి ప్రతీకలుగా నిలిచాయని అన్నారు. ఆయన సాహిత్యం నేటి తరాలకు కూడా స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు. కుల, మత, ఆర్థిక వివక్షలకు తావులేని సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.జాషువా ఆశయాలు, మానవతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కె. బాబురావు, కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్.సి. బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, జాన్ సదానందం, యు. శేషయ్య, వార్డు ఇన్‌చార్జి షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

నా వంతు సహకారం ప్రజలకు నినాదంతో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన బిజెపి మండల నాయకులు

పాములపాడు సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్:-భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు (పాతికేళ్లు) పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయన 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సేవా కార్యక్రమాల్లో భాగంగా "సేవా నా వంతు సహకారం" కార్యక్రమాన్ని పాములపాడు మండలంలో నిర్వహించారు.
రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు సూచనలతో పాములపాడు మండల బీజేపీ అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.
ఈ సందర్భంగా స్థానిక వైద్యులు గ్రామాల్లోని, నిరుపేదలు, ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితముగా పంపిణీ చేయడం జరిగింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ ప్రజా









జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. సమాజంలోని నిరుపేదలు, పేదలు, అవసరమైన వారికి అండగా నిలవడమే బీజేపీ సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఆరోగ్యం విషయంలో ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసి మా వంతు సహకారం అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాం" అని అన్నారు.
అనంతరం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రజాసేవే ధ్యేయం.. అంత్యోదయమే మన సంకల్పం" అనే స్ఫూర్తితో బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాములపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ డి.సావిత్రి, ఆరోగ్య ఉప సిబ్బంది ఎంపీహెచ్ఎస్ రత్నమ్మ, ఏఎన్ఎం హిస్టో రాణి, ఆశా వర్కర్ మద్దమ్మ, పిటిఎస్ రవి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/67888

రూ.15 లక్షలతో కల్వర్టు, సీసీ రోడ్లకు భూమిపూజ

గుత్తి సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)



మండలంలోని బసినేపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో చేపట్టనున్న కల్వర్టు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి, పామిడి ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుంతకల్లు నియోజకవర్గంలో అడుగుపెట్టినప్పటి నుంచి పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని తెలిపారు. మరిన్ని పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు.ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య, రామాంజనేయులు, తలారి నాగరాజు, బిజెపి నాయకులు బిసి ఎంకప్ప, బాబయ్య, ప్రేమ్ కుమార్, వీరోసి రావు, బావి గడ్డ ఓబులయ్య, మాజీ సర్పంచ్ రామలింగమయ్య, మాజీ కౌన్సిలర్ సుంకన్న, నిజాం, షేక్ షరీఫ్, షేక్షావలి,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీ కెనాల్‌లో గుర్రపు డెక్క తొలగింపు ముమ్మరం

వంతెనల వద్ద పేరుకుపోకుండా చర్యలు.. హైడ్రాలిక్ ఎక్స్కవేటర్‌తో తొలగింపు

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)



నగర పరిధిలోని కేసీ కెనాల్‌లో గుర్రపు డెక్క తొలగింపు పనులను నగరపాలక సంస్థ అధికారులు ముమ్మరం చేశారు. నీటి ప్రవాహంతో కొట్టుకువచ్చే గుర్రపు డెక్క ఒకేచోట పేరుకుపోకుండా చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.కమిషనర్ వినాయక ఘాట్, జోహరాపురం వంతెన ప్రాంతాల్లో జరుగుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. కేసీ కెనాల్‌లోని వంతెనల పిల్లర్ల వద్ద గుర్రపు డెక్క పెద్దమొత్తంలో పేరుకుపోకుండా హైడ్రాలిక్ ఎక్స్కవేటర్ సహాయంతో తొలగిస్తున్నట్లు తెలిపారు.
కెనాల్‌లో నీటి ప్రవాహానికి ఆటంకం కలగకుండా, వంతెనల వద్ద గుర్రపు డెక్క పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాల్లో తొలగింపు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి

బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 28 ,(రిపబ్లిక్ న్యూస్):-



మండల పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో పేదలు కొన్ని సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు తహసిల్దార్ పద్మావతమ్మకు వినతి పత్రం అందజేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ మండల ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు సిఐటియు నాయకులు రాజు బాధిత రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు. గతంలో ప్రభుత్వం జాయింట్ అగ్రికల్చర్ ఫార్మసీ సొసైటీ ద్వారా పేదలకు భూములు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే సొసైటీ భూముల్లో అనుభవంలో ఉన్న రైతులకు పట్టాలిచ్చి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సొసైటీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే సమస్యను ఎన్నో ఏళ్ల తరబడి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల హత్యలపై బీఎస్పీ మహాధర్నా

27 మంది దళితుల హత్యలపై న్యాయం చేయాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)

ఆంధ్రప్రదేశ్‌లో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలకు నిరసనగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట 'దళితుల మారణకాండ' పేరుతో మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 27 మంది దళితులు హత్యకు గురైనప్పటికీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ న్యాయం అందలేదని బీఎస్పీ నాయకులు ఆరోపించారు.
బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతం కుమార్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఇన్‌చార్జి గాడి అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రామలింగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళిత కుటుంబాలపై దాడులు, హత్యలు పెరిగాయని ఆరోపించారు. దళితుల హత్యలకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.
కర్నూలు జిల్లాలో కులాంతర వివాహాలు, గ్రామపంచాయతీ వ్యవహారాలు, ఆర్థికంగా ఎదగడం వంటి కారణాలతో దళితులపై వివక్షకు పాల్పడి హత్యలు జరిగినట్లు బీఎస్పీ నాయకులు ఆరోపించారు. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని, హత్యలకు బాధ్యులైన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ధర్నాలో జిల్లా సలహాదారులు సుంకన్న, శాంతరాజు, కోశాధికారి సలీం భాషా, కార్యదర్శి నాగన్న, కర్నూలు సిటీ కన్వీనర్ సాదిక్ భాషా, బీఎస్ఎఫ్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జిలు బొగ్గుల హనుమన్న, పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు అశోక్, ఆలూరు అధ్యక్షుడు కొమ్ము రమేష్, మంత్రాలయం అధ్యక్షుడు బోయ రవికుమార్, ఎమ్మిగనూరు అధ్యక్షుడు ఆంధ్ర బంగారప్ప, కోడుమూరు అధ్యక్షుడు భాస్కర్, ఆదోని అధ్యక్షుడు ఫయాజ్ బాషా తదితరులు పాల్గొన్నారు.
ధర్నా అనంతరం బీఎస్పీ నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)ను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

గుత్తి మున్సిపాలిటీలో వైసీపీ జెండా ఎగరేస్తాం

స్థానిక ఎన్నికల్లో గెలిచి జగన్‌కు బహుమతిగా ఇస్తాం -వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, అధికార ప్రతినిధి గంటా నరహరి

గుత్తి సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుత్తి మున్సిపాలిటీపై వైసీపీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అధికార ప్రతినిధి గంటా నరహరి ధీమా వ్యక్తం చేశారు. గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డితో కలిసి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధమవుతామని తెలిపారు. గుంతకల్ గుత్తి మున్సిపాలిటీలో వైసీపీని గెలిపించి ఆ విజయాన్ని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు.
సోమవారం గుత్తిలోని తన స్వగృహంలో గంటా నరహరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ప్రజల సమస్యలను తెలుసుకుంటామని, వాటి పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిలబడతామని చెప్పారు. వైసీపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నవరత్నాలతో సంక్షేమం

వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేశారని గంటా నరహరి తెలిపారు. పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించామని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.

హామీలు అమలు చేయలేదని ఆరోపణ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన పలు హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గంటా నరహరి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు.
గుత్తి మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలపై స్థానికంగా ఉండే నాయకులు, కార్యకర్తలకు అవగాహన ఉందని, అయితే బయట నుంచి వచ్చి రాజకీయాలు చేసేవారికి ఆయా వార్డుల సమస్యలు ఏమిటో తెలియదని గంటా నరహరి విమర్శించారు. స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేస్తారని తెలిపారు.

సమన్వయంతో ఎన్నికలకు..

గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకటరామిరెడ్డితో కలిసి గుంతకల్ గుత్తి మున్సిపాలిటీలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటామని గంటా నరహరి తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ పరిస్థితిని సమీక్షించి, బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. స్థానిక సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాడతామని పేర్కొన్నారు.
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గుత్తి మున్సిపాలిటీలో వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని గంటా నరహరి స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి మున్సిపాలిటీలో పార్టీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించి ఆ విజయాన్ని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆమోదం ఇచ్చి.. ప్రొసీడింగ్స్ ఆపేస్తారా?

జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన పనులకు వెంటనే ప్రొసీడింగ్స్ ఇవ్వాలి
కలెక్టర్‌కు మాజీ జడ్పీటీసీల వినతి

కర్నూలు ప్రతినిధి, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్):



జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా అవసరాల దృష్ట్యా ఆమోదం పొందిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వెంటనే జారీ చేయాలని కోరుతూ మాజీ జడ్పీటీసీలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సమావేశంలో అధికారికంగా ఆమోదం తెలిపిన పనులకు సంబంధించి ఇప్పటికీ ప్రొసీడింగ్స్ ఇవ్వకపోవడంతో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా అవసరాల కోసం జడ్పీ సర్వసభ్య సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపిన పనులు కేవలం తీర్మానాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పనులకు ఆమోదం తెలిపిన తర్వాత కూడా ప్రొసీడింగ్స్ జారీ చేయడంలో జాప్యం జరిగితే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతులు తదితర అత్యవసర అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సర్వసభ్య సమావేశంలో ఆమోదం పొందిన ప్రతి పనికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను ఆలస్యం చేయకుండా జారీ చేసి, పనులు ప్రారంభమయ్యేలా సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని మాజీ జడ్పీటీసీలు కోరారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన పనుల విషయంలో ఇకపై ఎలాంటి జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

కల్లూరులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి శ్రీకారం

కల్లూరు ప్రతినిధి, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)



కల్లూరు అర్బన్ 28వ వార్డు లక్ష్మీపురం గ్రామం ఎస్సీ కాలనీలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక మరుగుదొడ్ల భవనాన్ని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.
అనంతరం 28వ వార్డు పందిపాడు గ్రామంలో రూ.70 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు, 32వ వార్డు ముజఫర్‌నగర్‌లో రూ.1.53 కోట్ల ఎన్‌సీఏపీ నిధులతో చేపట్టనున్న రోడ్డు వైడెనింగ్ పనులకు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి భూమిపూజ చేశారు.కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, లక్ష్మీపురం నాయకులు పుల్లారెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఆకెపోగు వెంకటస్వామి, మారెన్న, రాధాకృష్ణ రెడ్డి, శివ, రామిరెడ్డి, వేముల హరి, కురువ మురళి, పందిపాడు నాయకులు దేవేందర్ రెడ్డి, పాల శంకర్ రెడ్డి, అయ్యపు రెడ్డి, 32వ వార్డు నాయకులు టైలర్ నాగరాజు, ఖాజా బందే నవాజ్, మురళి గౌడ్, తలారి కృష్ణ నాయుడు, మా భాష, ఇబ్రహీం, కూటమి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షల డీడీ ఇచ్చినా. స్థలం ఎందుకు కేటాయించరు?

శ్రీశైలంలో భావసార అన్నదాన సత్రానికి 50 సెంట్ల స్థలం వెంటనే కేటాయించాలంటూ కలెక్టర్‌కు భారీ ధర్నా అనంతరం వినతిపత్రం

కర్నూలు, ప్రతినిధి, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)





శ్రీశైలంలో భావసార క్షత్రియుల అన్నదాన సత్రం ఏర్పాటుకు 50 సెంట్ల స్థలాన్ని వెంటనే కేటాయించి అప్పగించాలని డిమాండ్ చేస్తూ భావసార క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు, ప్రతినిధులు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.
రాష్ట్ర అధ్యక్షుడు హంచటే రవిశంకర్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భావసార క్షత్రియులు ధర్నాకు తరలివచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీశైలంలో భావసార క్షత్రియుల అన్నదాన సత్రం ఏర్పాటు కోసం ప్రభుత్వం కోరిన మేరకు రూ.50 లక్షల సెక్యూరిటీ డిపాజిట్‌కు సంబంధించిన డీడీని 2024 డిసెంబర్ 20న శ్రీశైలం ఈవోకు అందజేసినప్పటికీ, ఇప్పటివరకు స్థలం కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు.
డీడీ అందజేసి ఇంతకాలం గడిచినా స్థలం కేటాయింపులో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. శ్రీశైలంలో వెంటనే అనువైన 50 సెంట్ల స్థలాన్ని చూపించి, అధికారికంగా అప్పగించే ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.
భావసార క్షత్రియుల ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు అన్నదాన సత్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు తెలిపారు. శ్రీశైలంలో సత్రం ఏర్పాటు అయితే దేశవ్యాప్తంగా ఉన్న భావసార భక్తులకు అన్నదానం, వసతి, ధార్మిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంద్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర భావసార అధ్యక్షులు హెచ్. ఈశ్వరరావు, కార్యదర్శి జ. కిరణ కుల సంఘం వాళ్ళ కులం వారు అందరూ పాల్గొన్నారు

ఓట్ల పునరుద్ధరణకు సీపీఎం, సీపీఐ డిమాండ్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్



ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్): ఓర్వకల్లు బస్టాండులో సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బి. నాగన్న, సీపీఐ మండల కార్యదర్శి ఏ. రమేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతామని అన్నారు. దేశంలో ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తూ, తొలగించిన ఓట్లన్నింటినీ పునరుద్ధరించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించాలని, ఎన్నికల విధానాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని కోరారు.ఓటు హక్కు కోల్పోయిన వారందరికీ వెంటనే ఓటు హక్కు కల్పించాలని, లేనిపక్షంలో వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, మేధావులను ఏకం చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు రామకృష్ణ, మద్దిలేటి, మహేష్, శివకుమార్, బాలన్న, మధు, సీపీఐ నాయకులు రాజు, అయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా ఆకట్టుకున్న నిరుద్యోగులకు ఉద్యోగమేళా

ప్రారంభకురాలు ముక్కా వరలక్ష్మి.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్.

రైల్వే కోడూరు పట్టణం లోని శ్రీ సాయి డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం నిరుద్యోగ యువతకు ఉద్యోగమేల కార్యక్రమం టి డి పీ రైల్వే కోడూరు నాయకురాలు ముక్కా వరలక్ష్మి ప్రారంభించారు, కోడూరు జనసేన శాసనసభ్యులు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన భారీ ఉద్యోగ మేళ నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభించింది, ఏపీఎస్ఎస్డీసీ, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సీడాప్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఉద్యోగ మేళా కార్యక్రమంలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ అధికారి లోకనాథం, సులేమాన్, కాలేజీ ప్రిన్సిపల్ , నిరుద్యోగ యువత కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు,

వివిధ విద్యార్హతలు కలిగిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాల కోసం ఇంటర్వ్యూలలో పాల్గొన్నరు,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ ఉద్యోగ మేళా విజయవంతంగా జరిగింది,

నిరుద్యోగ యువత వివిధ విభాగాలలో వారి ప్రతిభ మేరకు ఇంటర్వ్యూలలో పాల్గొని సత్తా చాటారు,

ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ భారీ ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటూ తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ప్రిన్సిపాల్ మరియు వారి సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చిట్వేలిమండలంలో....

చిట్వేలి మండలం సి కందుల వారి పల్లి గ్రామంలోని శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలలో 2.12 కోట్ల రూపాయల వ్యయంతో, అలాగే పెనగలూరు మండల కేంద్రంలో 2.12 కోట్ల రూపాయల వ్యయంతో శ్రీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాల లో నిర్మించిన నూతన భవనాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు, సాంస్కృతిక మండలివిభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహా ప్రసాద్, ఖాదీ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి, ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర్ నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,









బాలకృష్ణ, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి,దామోదర్ నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు కాపర్ల నాగార్జున, గుత్తి నరసింహం,లతో కలిసి కూడా చైర్మన్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముక్కారూపానందరెడ్డి, రైల్వే కోడూరు జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రారంభించారు, సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినిలకు అందుతున్న విద్యా సౌకర్యాలు వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు కళాశాలలో విద్యార్థినిలకు అవసరమైన విద్య వసతులను కల్పించుటకు ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని వారికి అవసరమైన సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే వాటి కల్పనకు అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు, ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో చదువుతున్నటువంటి చదువుతున్నటువంటి విద్యార్థినిల సౌకర్యార్థం కోసం 4.24 కోట్ల వ్యయంతో పెనగలూరు చిట్వేలి మండలాలలో నూతన భవనాలను నిర్మించడం జరిగినదని, ఈ భవనాల అభివృద్ధిలోకి తేవడంతో విద్యార్థినిలు చదువుకోవడానికి విద్యను అభ్యసించడానికి సౌలభ్యంగా ఉంటుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందాన్నారు, విద్యార్థినిలు విద్యతోపాటు, నైపుణ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆ విధంగా ముందుకు పోవాలని విద్యార్థినుల నిర్దేశించి ఎమ్మెల్యే శ్రీధర్ పేర్కొన్నారు, విద్యార్థినికి మెరుగైన మౌలిక వసతులు విద్యా అవకాశాలు అందేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయం, మరియు జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎఫ్ పి జ పథకం కింద మహిళా రైతులకు ట్రాక్టర్ మంజూరు ..

పెనగలూరు మండలంలో వెలుగు ఆధ్వర్యంలో చిన్న, సన్న,మధ్య,తరగతి గ్రూపు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్పిజి పథకం కింద ట్రాక్టర్లు మంజూరు చేయడం జరిగినది, మంజూరైన ట్రాక్టర్ను కూడా చైర్మన్ కోడూరు టిడిపి అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ లు, రాష్ట్ర నాయకులు టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు సంస్కృతిక మండల విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ ఖాదీ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర పలువురు స్థానిక కోటి మీ నాయకులు కార్యకర్తల సమక్షంలో మహిళ గ్రూపు రైతులకు ట్రాక్టర్ ను అందించడం జరిగినది, ఈ సందర్భంగా కూడా చైర్మన్ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అవసరమైన అధనాతన యంత్ర సామాగ్రిని అందించడమే ఎఫ్ పి జి పథక ప్రధాన ఉద్దేశం అని అన్నారు, బయట మార్కెట్ కంటే పది శాతం తక్కువ రేటుకు ట్రాక్టర్ సేవలు ఈ పథకం కింద మంజూరైన ట్రాక్టర్ ద్వారా అందించవచ్చని, దుక్కి దున్నీ పొలం పనులు చేసుకుని, వ్యవసాయ ఖర్చులు సమయము ఆధా చేసుకోవచ్చనిఅన్నారు

ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవం

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్

స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో 'అంగన్‌వాడీ ఉత్సవం' కార్యక్రమం ఎంతో కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు అందిస్తున్న సేవలు, పోషకాహార పంపిణీ వివరాలను అంగన్‌వాడీ సిబ్బంది వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల 1, 3వ శుక్రవారాల్లో ఇంటికి రేషన్ కింద 3 కేజీల బియ్యం, 2 కేజీల రాగిపిండి, 1 కేజీ అటుకులు, 1 కేజీ కందిపప్పు, 0.5 కేజీ నూనె, కలపాలు, 25 గుడ్లు, 250 గ్రాముల ఖర్జూరం, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వేరుశెనగ చిక్కీ రెండు దఫాలుగా అందిస్తున్నామన్నారు 7 నెలల 3 ఏళ్ల పిల్లలకు ప్రతి నెల 2.5 కేజీల బాలామృతం, 25 గుడ్లు, 2.5 లీటర్ల పాలు ఉచితంగా అందజేస్తున్నామన్నారు



3 6 ఏళ్ల పిల్లలకు ప్రీ-స్కూల్ కిట్ ద్వారా ఆటపాటలతో బోధన అందిస్తూ, ప్రతిరోజూ తాజా వేడి భోజనం (75 గ్రా బియ్యం, 15 గ్రా కందిపప్పు, 30 గ్రా కూరగాయలు, 5 గ్రా నూనె), ఉడకబెట్టిన గుడ్డు మరియు 100 మి.లీ. పాలు అందిస్తున్నమ్మన్నారు ప్రతి నెల 1, 3వ బుధవారాల్లో సీమంతం, అన్నప్రాశన, పోషణ వేడుకలు, ప్రీ-స్కూల్ సంసిద్ధత వంటి సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు

మౌలిక వసతులు ఆరోగ్య పర్యవేక్షణ

ప్రభుత్వ వసతులు అంగన్‌వాడీ కేంద్రానికి ప్రభుత్వం ద్వారా గ్యాస్ కనెక్షన్, ఇండక్షన్ స్టవ్, స్టీల్ గిన్నెలు, పిల్లల కోసం స్టీల్ ప్లేట్లు, గ్లాసులు మంజూరయ్యాయి.

ప్రతి నెల 2వ శుక్రవారం 'శిశు దినోత్సవం' నిర్వహించి పిల్లల బరువు, ఎత్తు కొలుస్తారు. 'నవచేతన యాప్' ద్వారా పిల్లలకు స్క్రీనింగ్ చేసి, లోపాలు ఉన్న పిల్లలను ఆస్పత్రికి రిఫర్ చేసి ఉచిత వైద్యం అందిస్తున్నారు. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా మొదటిసారి గర్భం దాల్చిన వారికి ₹5,000/-, రెండవ కాన్పులో ఆడపిల్ల పుడితే ₹6,000/- ఆర్థిక సాయం అందుతోందని, ప్రస్తుతం ఈ కేంద్రంలో 7 గురు గర్భిణులు, 3 గురు బాలింతలు ఈ లబ్ధిని పొందారని వివరించారు.

ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా, గర్భిణులు, బాలింతలు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భార్య తరఫు వ్యక్తుల నుంచి బెదిరింపులు

బావ కౌసర్ అలీ, ఎస్ఐతో ప్రాణహాని ఉంది

టెక్నికల్ ఆఫీసర్ మహబూబ్‌బాషా అవేదన

రూ.50 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి

నాకు ఏదైనా జరిగితే వారిదే బాధ్యత

ఎస్పీ, కలెక్టర్ తనకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి

అనంతపురం క్రైమ్, సెప్టెంబర్ 27 (రిపబ్లిక్ న్యూస్):

తన భార్య తరఫు బంధువులు తనను చంపుతామంటూ బెదిరిస్తున్నారని అనంతపురం నగరం గుత్తిరోడ్డుకు చెందిన టెక్నికల్ ఆఫీసర్ మహబూబ్‌బాషా ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య బావ కౌసర్ అలీతో పాటు ఓ ఎస్ఐ నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. తనకు ఏదైనా జరిగితే అందుకు వారిదే బాధ్యత అని పేర్కొంటూ జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ లు తనకు రక్షణ కల్పించాలని కోరారు.అనంతపురంలోని ఓ ప్రైవేట్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహబూబ్‌బాషా తన కుటుంబ వివాదానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

ఆమె బంధువులు తనపై దాడి చేశారు: మహబూబ్ బాషా

2012లో తాడిపత్రికి చెందిన చాందినితో తనకు వివాహం జరిగిందని, వివాహం అనంతరం తన తల్లిదండ్రులను కలవకుండా భార్య ఇబ్బందులకు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలం తర్వాత ఆమె పుట్టింటికి వెళ్లిపోవడంతో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకుని తిరిగి కాపురానికి తీసుకురావడంతో 2013లో కుమార్తె జన్మించింది అని పేర్కొన్నారు.



కొంతకాలం కుటుంబ జీవితం సజావుగానే సాగినప్పటికీ 2016లో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయని, తన తల్లి, తమ్ముడిని కలవకూడదని భార్య ఒత్తిడి చేసేదని మండిపడ్డారు. ఆ తరువాత ఆమె పుట్టింటికి వెళ్లిపోవడంతో తాను కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే కోర్టులో ఆమె ఇకపై సక్రమంగా కాపురం చేసుకుంటానని హామీ ఇచ్చిందని ఆ మేరకు వేరుగా కాపురం పెట్టినా మళ్లీ విభేదాలు వచ్చాయని తెలిపారు. మళ్లీ కొంతకాలం సజావుగా కాపురం చేశామని ఆ తర్వాత 2019లో కుమారుడు జన్మించారన్నారు. ఆ తర్వాత భార్య పుట్టింట్లోనే ఎక్కువకాలం ఉండడంతో భార్య, పిల్లలను తనతో తీసుకురావడానికి వెళ్లిన సమయంలో ఆమె బంధువులు తనపై దాడి చేయడం జరిగిందన్నారు.

రూ.50 లక్షలు లేదా ఇల్లు తన పేరుపై రాయాలని ఒత్తిడి

తనపై దాడి చేసి, తిరిగి తానే వారిని కొట్టినట్లు కేసులు పెట్టారని బనాయించారన్నారు. తాను విడాకులకు దరఖాస్తు చేశాననే కారణంతో తనపై మెయింటెనెన్స్ తదితర కేసులు పెట్టారని అప్పటి నుంచి తాము వేర్వేరుగా ఉంటున్నామని తెలిపారు. గత నాలుగేళ్లుగా పిల్లల బాధ్యతలను తానే చూసుకుంటున్నానని చెప్పారు. 2026 జూన్‌లో కుమారుడి పుట్టినరోజు సందర్భంగా పిల్లలను కలిసేందుకు కోర్టు నెలకు ఒకసారి అవకాశం కల్పించిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు భార్య పిల్లలను కలిసేందుకు వచ్చిందని, రెండు రోజులపాటు పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ మూడో రోజు నుంచి వివాదం మొదలైందని తెలిపారు. రూ.50 లక్షలు ఇవ్వాలని లేదా ఇల్లు తన పేరుపై రాయాలని ఒత్తిడి తెచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.తన డిమాండ్లు నెరవేర్చకపోతే గ్యాస్ లీక్ చేసుకుని ఆత్మహత్య చేసుకుంటానంటూ బెదిరించిందని మహబూబ్‌బాషా ఆరోపించారు. ఈ విషయంపై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినా తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య బావ కౌసర్ అలీకి పలుకుబడి ఉందని, ఓ ఎస్ఐతో పరిచయాలు ఉండడంతో తనపై ఒత్తిళ్లు, బెదిరింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. తనకు ప్రాణహాని ఉందని. వారి అండతో నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు. నాకు ఏదైనా జరిగితే వారిదే బాధ్యత అని మహబూబ్‌బాషా అన్నారు. తన ఫిర్యాదులపై విచారణ జరిపి, తనకు రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్‌ను ఆయన కోరారు.

గడంవారిపల్లి వద్ద కేబుల్ దొంగతనం

: నిందితుడిని పోలీసులకు అప్పగించిన స్థానికులు

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్



మండలం లోని గడంవారిపల్లి పరిధిలోని బండోని చెరువు వద్ద ఉన్న నాటేష్ అనే రైతు బోరు బావి కేబుల్ దొంగతనానికి గురైంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో దొంగతనానికి యత్నిస్తుండగా స్థానికులు, రైతు చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రైతుల కథనం మేరకు... ఆదివారం రాత్రి బండోని చెరువు సమీపంలో ఉన్న నాటేష్ బోరు దగ్గర అనుమానాస్పదంగా సంచరిస్తూ కేబుల్ వైర్లను కట్ చేస్తున్న వ్యక్తిని గుర్తించారు వెంటనే అప్రమత్తమై అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం సమాచారం అందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని కేబుల్ వైర్లతో సహా అప్పగించారు.పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు ఆమినిగుంటకు చెందిన చిరంజీవిగా గుర్తించారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చౌడేపల్లిలో విఆర్ఏల సహాయ నిరాకరణ ఉద్యమం

: డిమాండ్ల పరిష్కారానికి నిరసన దీక్ష

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్



ఎపి విఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలంలో విఆర్ఏలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిరసన బాట పట్టారు. సెప్టెంబర్ 16 నుంచి "సహాయ నిరాకరణ ఉద్యమం" చేపడుతూ, స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్ష కార్యక్రమం నిర్వహించారు.

సమగ్ర న్యాయం జరగాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ ఉద్యమంలో భాగంగా విఆర్ఏలు ప్రభుత్వానికి తమ ప్రధాన డిమాండ్లను స్పష్టం చేశారు. విఆర్ఏలకు వేతన స్కేల్‌ను తక్షణమే అమలు చేయాలనీ విఆర్ఏల స్థానంలో నామినీలను విఆర్ఏలుగా నియమించాలన్నారు అర్హులైన విఆర్ఏలకు తగిన ప్రమోషన్లు అందించాలన్నారు కారుణ్య నియామకాల ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘ ప్రతినిధులు సుమంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి రాజన్న రెడ్డిప్ప భాస్కర్ సావిత్రమ్మ రెడ్డిరాజా గంగులప్ప పలువురు విఆర్ఏలు నాయకులు పాల్గొని నినాదాలు చేశారు.

ఘనంగా గుర్రం జాషువా భగత్ సింగ్ జయంతి వేడుకలు

చౌడేపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్



మండల కేంద్రమైన చౌడేపల్లి లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో జాతీయ నాయకులు గుర్రం జాషువా భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు స్థానిక అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా భగత్ సింగ్ గుర్రం జాషువాల జీవిత చరిత్రలను దేశానికి చేసిన వారి సేవలను గుర్తు చేస్తూ వారి అడుగుజాడల్లోనే నడవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, డాక్టర్ చంద్ర, బస్టాండ్ శేఖర్,నరసింహులు ,చంగల్ రాయులు ,వార్డెన్ సురేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లి మండల ప్రత్యేక అధికారిగా సురేష్ కుమార్

రైల్వే కోడూరు సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్.



ఓబులవారిపల్లి మండల ప్రత్యేక అధికారిగా సురేష్ కుమార్ ని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం మండల అభివృద్ధి అధికారి ఏం వి ఎన్ రాజేంద్ర తెలిపారు.ఈయన తిరుపతి జిల్లా లేబరు డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ గా పని చేస్తున్నారు, ఈ సందర్భంగ ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, ఓబులవారిపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపదంలో ముందుకు నడిపిస్తానని అన్నారు, డిప్యూటీ ఏండిఓ, కృష్ణ, పీ ఆర్, ఏఈ, ఆంజనేయప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామి,తిరుమలేశ్వరి, స్వర్ణ గ్రామం సిబ్బంది గంగాధర్, గౌరి పాల్గొన్నారు.

యువ క్రికెటర్లను ప్రోత్సహించడమే ఆర్డీటీ లక్ష్యం

గుత్తి సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)



గ్రామీణ ప్రాంతాల్లోని యువ క్రికెటర్లలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఆర్డీటీ లక్ష్యమని ఆ సంస్థ క్రికెట్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. గుత్తి పట్టణంలోని రైల్వే గ్రౌండ్‌లో సోమవారం ఆర్డీటీ రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రికెటర్లకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆటగాళ్లు నిరంతరం సాధన చేస్తేనే నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోగలరన్నారు. టాలెంట్ హంట్‌లో ప్రతిభ కనబరిచిన వారిని తదుపరి దశల్లో ఎంపికలు, మ్యాచ్‌లు, ఫిట్‌నెస్ శిక్షణ ద్వారా గుర్తిస్తామని చెప్పారు.

యువ క్రికెటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సెలెక్టర్లు వెంకటేష్, విజయరాజు, రఫీ, నరేంద్ర, ఆర్డీటీ కోఆర్డినేటర్ ప్రవీణ్, గుత్తి క్రికెట్ కోచ్ మహేష్ పాల్గొన్నారు.ం

ఓబులవారిపల్లెలో గుండెపోటుతో పూజారి మృతి.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 28 రిపబ్లిక్ న్యూస్.



మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని శ్రీ ఆంజనేయ స్వామి గుడి వెనుక నివాసం ఉన్న పూజారి కృష్ణ సూర్యనారాయణ గుండెపోటుతో మృతి చెందినట్లు ఎస్సై సుజన్ కుమార్ తెలిపారు, ఈయన వయసు 65 సంవత్సరములు ఉంటుందని,మృతుడు పోలీస్ క్వార్టర్స్ లో ని వినాయకుని గుడిలోనూ, జిల్లా పరిషత్ హై స్కూల్లో సరస్వతి మందిరంలోనూ, బొంతవారిపల్లె గ్రామ సమీపంలోని శివాలయంలోనూ, ఎగువ పల్లె సమీపాన ఉన్న గంగమ్మ దేవాలయంలోనూ,అలాగే మరికొన్ని చిన్న గుడులలో పూజారిగా విధులు నిర్వహిస్తున్నాడని సుజన్ కుమార్ తెలిపారు, గత కొంతకాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు,కుటుబ సభ్యులు తెలిపారు,ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో అయన ఒక్కరే ఉన్నారని,విశ్రాంతి తీసుకునే సమయంలో గుండెపోటు వచ్చి మృతి చెందిఉండొచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు. గుండెపోటు వచ్చిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో బ్రతికించుకోలేకపోయామని భార్య ఆవేదన చెందారు, సూర్యనారాయణ మృతి చెందడంతో గ్రామస్తులు అయన కుటుంబానికి సానుభూతి,సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

వెంకటరామిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలు సరికాదు



గుంతకల్ సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)
వైఎస్సార్‌సీపీ గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ వై. వెంకటరామిరెడ్డిపై టీడీపీ నాయకులు చేసిన విమర్శలను వైసీపీ నాయకులు ఖండించారు. సోమవారం గుంతకల్లు పట్టణంలోని వెంకటరామిరెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కురువ లింగన్న, మాజీ సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు కురువ నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ జయరామ్‌రెడ్డి మాట్లాడుతూ.. వెంకటరామిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. రాజకీయ విమర్శలు చేయాలంటే వాస్తవాలతో మాట్లాడాలని, వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజలతో వెంకటరామిరెడ్డికి ఉన్న అనుబంధం అందరికీ తెలుసన్నారు. బీసీ సామాజిక వర్గానికి రాజకీయంగా ప్రాధాన్యం కల్పించడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలకు పలు పదవులు కల్పించారని తెలిపారు. నిరాధార విమర్శలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గుంతకల్లు మండల అధ్యక్షుడు వాల్మీకి రాము, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కురువ ఎస్‌వీఆర్ మోహన్, సీనియర్ నాయకులు కురువ మహదేవప్ప, కురువ సాంబ, బీసీ సెల్ అధ్యక్షుడు వాల్మీకి అశోక్, మాజీ సోషల్ మీడియా అధ్యక్షుడు పాటిల్ జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువత భాగస్వామ్యంతో ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన

ఆరోగ్యం, క్రమశిక్షణ, వ్యాయామంపై చైతన్యం పెంచాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)
ఎయిడ్స్ వ్యాధి నివారణ, నియంత్రణపై విద్యార్థులు, యువతతో పాటు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణ, క్రమశిక్షణ, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రజల్లో చైతన్యం పెంచేలా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5 కిలోమీటర్ల మారథాన్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సునయన ఆడిటోరియంలో కలెక్టర్ నగదు బహుమతులకు సంబంధించిన చెక్కులను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 87 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా మారథాన్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఎయిడ్స్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడంతో పాటు వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన





జాగ్రత్తలపై అవగాహన కల్పించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మారథాన్‌లో పురుషుల విభాగంలో బషీర్ ప్రథమ, వెంకట భరత్ ద్వితీయ బహుమతులు సాధించారు. మహిళల విభాగంలో వెంకటేశ్వరి ప్రథమ, రామలక్ష్మి ద్వితీయ బహుమతులు పొందారు. విజేతలకు కలెక్టర్ నగదు బహుమతుల చెక్కులను అందజేశారు. పురుషులు, మహిళల విభాగాల్లో ప్రథమ బహుమతిగా రూ.10 వేల చొప్పున, ద్వితీయ బహుమతిగా రూ.7 వేల నగదు బహుమతిని అందజేశారు.ఎయిడ్స్ వ్యాధి నివారణ, నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతను భాగస్వాములను చేస్తూ ఎయిడ్స్ అవగాహన, ఆరోగ్య పరిరక్షణ, వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు.

మొలకలతో ఆరోగ్యం

విద్యార్థుల చేతే మైక్రో గ్రీన్స్ సాగు - ఏడు రోజుల పాటు ప్రాక్టికల్ అవగాహన



అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్)
మొలకెత్తిన విత్తనాలతో ఆరోగ్యము లభిస్తుందని ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ జోనల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయుడుపేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పుస్తకాల్లో చదివే పాఠాలకు భిన్నంగా విత్తనాలను నాటి నేర్చుకునేలా భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థులకు మైక్రో గ్రీన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న భాష్యం విద్యాసంస్థల్లో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.విత్తనం నుంచి మొలక.. మొలక నుంచి మైక్రో గ్రీన్ వరకు సాగిన ప్రక్రియను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ జోనల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయుడు విద్యార్థులకు మైక్రో గ్రీన్స్ పెంపకంపై అవగాహన కల్పించారు. కోకోపీట్ వినియోగం, విత్తనాలను నానబెట్టే పద్ధతి, నీరు అందించే విధానం, మొలకలు వచ్చే ప్రక్రియను వివరించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేతే విత్తనాలను నాటించి.. వాటి పెరుగుదలను ఏడు రోజులపాటు పరిశీలించేలా చేశారు. దీంతో మొలకెత్తే ప్రక్రియను పుస్తకాల్లో కాకుండా ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభించింది.మైక్రో గ్రీన్స్, మొలకెత్తిన స్ప్రౌట్స్‌లో విటమిన్లు, ప్రొటీన్లు తదితర పోషకాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై చిన్ననాటి నుంచే అవగాహన పెంచుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాకేత్‌రామ్, అనంతపురం జిల్లా జెడ్ఈఓ రవివర్మ, ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ జోనల్ సేల్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయుడు, సోనియా, ప్రియాంక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ సారథికి ఘనంగా జన్మదిన వేడుకలు

టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావుకు శుభాకాంక్షల వెల్లువ

సంగారెడ్డి జిల్లా టి.వై.జె.ఎఫ్ జర్నలిస్టుల ఆత్మీయ శుభాకాంక్షలు

ఆత్మీయత చాటుకున్న సంగారెడ్డి జిల్లా టి.వై.జె.ఎఫ్ బృందం

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్)
తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి.వై.జె.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డా. తనుగుల జితేందర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్ కాప్రాలోని టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన జర్నలిస్టులు, యూనియన్ ప్రతినిధులు, సభ్యులు ఆయనకు గజమాలలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల





పరిరక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి, అక్రిడిటేషన్ తదితర అంశాలపై డా. జితేందర్ రావు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. టి.వై.జె.ఎఫ్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేసి జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
టి.వై.జె.ఎఫ్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు అందిస్తున్న సహకారం, ప్రోత్సాహానికి డా. జితేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.
కార్యక్రమంలో టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, రాష్ట్ర కోశాధికారి ఎల్. మమత, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు జగత్ కృష్ణ, షేక్ దస్తగిరి, మహమ్మద్ షకీల్ లడ్డు, మమ్మద్ ఆబిద్, లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ భాగ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రకాష్, అందోల్ అధ్యక్షుడు నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ రాజు, సంగారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్, ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నాటు కోళ్లు మృత్యువాత

సిద్ధరాంపురంలో కలకలం



బుక్కరాయసముద్రం రూరల్, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్)
మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో నాటు కోళ్ల ఫారంలో భారీగా కోళ్లు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన వెంకట్రాముడి ఫారంలో సుమారు 2,500 నాటు కోళ్లు ఉండగా, గత రెండు రోజులుగా దాదాపు 1,500 కోళ్లు మృతి చెందినట్లు ఫారం నిర్వాహకులు తెలిపారు. దీంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.విషయం తెలుసుకున్న వెటర్నరీ ఏడీ డాక్టర్ రత్నకుమార్, వెటర్నరీ డాక్టర్ గోవిందరాజులు ఫారం వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతి చెందిన కోళ్లను పరిశీలించడంతో పాటు కొన్ని నమూనాలను సేకరించారు. వాటిని వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌కు పంపించారు.కోళ్లు భారీ సంఖ్యలో మృతి చెందడానికి గల కారణం ఏమిటన్నది ప్రస్తుతం స్పష్టంగా తెలియరాలేదు. ల్యాబ్ పరీక్షల నివేదిక వచ్చిన తర్వాతే మృతికి గల కారణం నిర్ధారణ అవుతుందని పశు వైద్యాధికారులు తెలిపారు. ఫారంలో మిగిలిన కోళ్ల పరిస్థితిని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా.. పెద్ద మొత్తంలో కోళ్లు మృతి చెందడంతో తాను తీవ్రంగా నష్టపోయానని ఫారం నిర్వాహకుడు వెంకట్రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్ల పెంపకానికి పెట్టిన పెట్టుబడి నష్టపోయిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని అధికారులను కోరారు.

శకునాలచెరువు కాలువపై కబ్జాల పంజా

రైతుల దారికి అడ్డుకట్ట -ఆక్రమణలు తొలగించి రస్తా కల్పించాలి

చెరువు హద్దులు తేల్చాలని కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు శకునాల రైతులు ప్రజలు వినతి

ఓర్వకల్లు, సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్):
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలోని చెరువు కాలువపై కొంతమంది వ్యక్తులు ఆక్రమణలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు, రైతులు ఆరోపించారు. కాలువకు ఇరువైపులా స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో చెరువు వద్దకు, పంట పొలాలకు, సచివాలయానికి వెళ్లే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ సమస్యపై సుమారు 100 మందితో రైతులు, గ్రామస్తులు కలిసి ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులకు, కర్నూలు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలువకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించి రైతులు, గ్రామ ప్రజలు రాకపోకలు సాగించేందుకు రస్తా ఏర్పాటు చేయాలని



కోరారు.అదేవిధంగా శకునాల చెరువు అసలు హద్దులను అధికారికంగా సర్వే చేసి, కొలతలు వేసి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలు కొనసాగితే భవిష్యత్తులో చెరువు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి పంట పొలాలకు సాగునీరు అందడంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల సాగునీటి అవసరాలు, గ్రామ ప్రజల రాకపోకల సమస్యను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, ఆక్రమణలను తొలగించి, చెరువు హద్దులను నిర్ధారించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. రైతులకు, గ్రామ ప్రజలకు శాశ్వతంగా రస్తా కల్పించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కబ్జాల గురించి గ్రామ రైతులను గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని శకునాల గ్రామ రైతులు ప్రజలు కోరుతున్నారు

మద్యం మత్తులో ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి... కేసు నమోదు



రేణిగుంట సెప్టెంబర్ :28(రిపబ్లిక్ న్యూస్)
చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, చిన్నరాజు పల్లి గ్రామానికి చెందిన పి. కృష్ణమూర్తి (55), S/o పి. సుబ్రమణ్యం అనే వ్యక్తి ప్రమాదవశాత్తు తలకు తీవ్ర గాయమై మృతి చెందినట్లు రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది.మృతుడు కృష్ణమూర్తి గత కొంతకాలంగా రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీ, తారకరామ నగర్ ఫ్లాట్స్‌లో నివాసముంటూ, ఆంజనేయపురానికి చెందిన ఇలవర్షన్ వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 27-09-2026 రాత్రి సమయంలో ఇతను మద్యం సేవించి, శ్రీనివాసపురం గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి సమీపంలో గల కమిటీ హాల్ వరండా వద్దకు వెళ్లాడు. మద్యం మత్తులో అదుపు తప్పి వెనక్కి పడిపోవడంతో తల వెనుక భాగంలో తీవ్ర రక్తగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ సంఘటనపై సమాచారం అందుకున్న మృతుని కుమార్తె పి. లిఖిత (నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, వట్రపాలెం నివాసి) ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తన తండ్రి మద్యం మత్తులోనే కిందపడి మరణించాడని, ఈ మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొంటూ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష (పోస్ట్‌మార్టం) నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మమ్మల్ని మనుషులుగా గుర్తించండి

సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయొద్దు..

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్నాం - ట్రాన్స్‌జెండర్ ఆసిఫ్ అమ్మ విజ్ఞప్తి





అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్)
సమాజంలో తాము కూడా ఒక మనిషిగా గుర్తింపు, గౌరవం పొందాలని ట్రాన్స్‌జెండర్ ఆసిఫ్ అమ్మ కోరారు. తమపై పనిగట్టుకుని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. తాము ఎవరికీ ఎలాంటి హాని చేయకుండా, ప్రజలు, దుకాణదారులు, వాహనదారులు ఇచ్చే చిరు కానుకలతోనే ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్నామని తెలిపారు.
అంగవైకల్యంతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఆర్థిక సాయం
తమకు అందే మొత్తంలో కొంత భాగాన్ని అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి, పెళ్లికాని యువతులకు, నూతన దేవాలయాలకు, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి, అత్తమామల నుంచి వెలివేతకు గురైన మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ఎవరూ లేరని భావించే కుటుంబాలకు “ మేమున్నాం “ అనే భరోసా కల్పించడమే తమ ఉద్దేశమన్నారు.తాజాగా మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్న ఓ చిన్నారికి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించినట్లు ఆసిఫ్ అమ్మ తెలిపారు. అలాగే భర్తను కోల్పోయి అత్తమామల నుంచి వెలివేతకు గురైన ఓ వివాహితకు, ఆమె పిల్లల పోషణకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ కుటుంబ సభ్యుల్లా అండగా ఉంటున్నామని పేర్కొన్నారు.
మానవీయ దృక్పథంతో సహకరించాలి : ఆసిఫ్ అమ్మ
సమాజంలో ఉంటూనే ఎన్నో ఛీత్కారాలు, అవమానాలు ఎదుర్కొంటున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఎవరినీ ఇబ్బందులకు గురిచేయకుండా తమకు సాధ్యమైనంత మేర ఇతరులకు సహాయం చేస్తున్నామని తెలిపారు. తమను సమాజానికి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులుగా కాకుండా.. సాధకబాధకాలు ఉన్న మనుషులుగా చూడాలని కోరారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారంతో తమను కించపరచవద్దని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తమను సంప్రదించాలని ఆసిఫ్ అమ్మ విజ్ఞప్తి చేశారు. తమ సేవా కార్యక్రమాలను గుర్తించి మానవీయ దృక్పథంతో సహకరించాలని కోరారు.

ఉత్తమ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ జగిత్యాల జిల్లా శాఖ భగవద్గీతల ప్రధానం, ఘన సన్మానం...

రాయికల్ మండలం సెప్టెంబర్,28(రిపబ్లిక్ న్యూస్)
జిల్లా స్థాయి, మండల స్థాయి ఉత్తమ భాషోపాధ్యాయ అవార్డు లు పొందిన హిందీ భాషోపాధ్యాయులకు ఆర్.యు.పి.పి.టి.ఎస్ రాయికల్ మండల, జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించి భగవద్గీతలను ప్రధానం చేసారు. సోమవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లేక్ సమావేశం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగింది
ఈ సందర్భంగా విరామ సమయంలో హిందీ సబ్జెక్టు లో జిల్లా స్థాయి అవార్డు పొందిన జాదవ్ వసంతరావు, తిరుకోవెల నారాయణ, మండల స్థాయి అవార్డులు పొందిన మ్యాకల శంకరయ్య, శీలలం పద్మజ, వడ్లకొండ



ధనలక్ష్మి, షాజిద్ రిహానా లకు రిక్గ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా, రాయికల్ మండల శాఖల పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, మండల అధ్యక్షులు మోర నరహరి లు కాంప్లెక్స్ హిందీ భాషోపాధ్యాయులు ఘనంగా శాలువాలతో సత్కరించి, భగవద్గీత ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో మరిన్ని అవార్డు లు జాతీయభాష అభివృద్ధికి దోహదపడాలని, జాతీయ భాష జాతీయభావాలను పెంపొందిస్తుందని, హిందీ ఉపాధ్యాయులు ఆదిశగా ప్రయత్నం చేయాలని, ఈదేశంలో ఉన్నవారందరు ఈ భూమి నా తల్లి నేను భూమి పుత్రుండను అనే భావన తో మాతృభూమి పట్ల దేశభక్తి భావన కలిగి వుండాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ యం.డి సయీద్ పాషా, మేన్నేని నీలిమ, రాపర్తి నర్సయ్య, బొంగోని మల్లయ్య, రంగు రమేష్, ఆర్.నగేష్, ఎ.గంగాధర్, రాజేశం, కె. యశోద, గోసికొండ సుజాత, మాదాసు రమ, బి.రాధ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కురుమ పల్లి చిరుపుల్ల మల్లేష్


రాయికల్ మండలం సెప్టెంబర్,28(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలశీ కుర్మపల్లి గ్రామానికి చెందిన చిరుపుల్ల మల్లేష్ బీజేపీ ఓబీసీ మోర్చా జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ నియమితులైనరు ఈ సందర్భంగా చిరుపూల్ల మల్లేష్ మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతలను జగిత్యాల జిల్లా అభివృద్ధికి ముందుండి పోరాడుతానని ఏలాంటి సమస్యలైనా ప్రజలకు పార్టీ కార్యకర్తలకు తెలిసే విధంగా మేదులుతానని ఆయన అన్నారు నాకు ఈ పదవి ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు సందర్భంగా గ్రామస్తులు పలువురు బిజెపి నాయకులు శు భాకాంక్షలు తెలియజేసారు



రాయికల్ స్మశాన వాటికలో వీధి దీపాలు లేక ప్రజలు ఇక్కట్లు!!

పట్టించుకోని మునిసిపల్టి అధికారులు-?

రాయికల్ మండలం సెప్టెంబర్,28(రిపబ్లిక్ న్యూస్)
అధికారుల నిర్లక్ష్యం ప్రజా ప్రతినిధుల మాటను లెక్క చేయని అధికారులుపై పట్టు కోల్పోయినప్రజా ప్రతినిధులు ఇక ప్రజలే తిరగబడే రోజు దగ్గరుందని ప్రజలు అంటున్నారు 20 నుండి 30 వేల జనాభా కలిగిన రాయికల్ పట్టణానికి స్మశాన వాటిక ఉండి కూడా లాభం లేని పరిస్థితి రాత్రి అయితే స్మశాన వాటికకు ఎవరైనా చనిపోతే వెళ్లాలనుకున్నవారు విష సర్పాలు తేళ్లు కుట్టుతాయేమోనని భయపడిపోతున్న పట్టణవాసులు దీనికి ముఖ్య కారణం వెంకటేశ్వర్ల గుడి వద్ద నుండి స్మశాన వాటిక వరకు వీధి దీపాలు ఉండి కూడా లేనివిధంగా చిమ్మ చీకట్లో స్మశాన వాటిక పోయేముందు పోవాలంటే చనిపోయిన వారి కన్నా ఉన్నవారే చనిపోయే విధంగా అనిపిస్తుందని ప్రజలంటున్నారు



ఎంతో ఆదాయం కలిగిన రాయికల్ పట్టణం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుట అద్దం పడుతుంది
ప్రజాప్రతినిదులు చెప్పిన కార్పొరేట్ రాసిచ్చిన కంప్లైంట్ రాసిచ్చిన అధికారులు తూతు విధంగా చేస్తూ అధికార రిజిస్టర్లు లైట్లు పెట్టకుండా పెట్టినట్లు సంతకాలు పెట్టడం ఎంతవరకు సమంజసం
ఈ విషయాన్ని పలుమార్లు కమిషనర్ కు తెలిపిన ఫలితం శూన్యం ప్రజాప్రతినిదులు అంటావు వారు ప్రజలకు దొరికే విధంగా లేరు ఉన్నా సరే చేస్తామనడమే తప్ప చేయటం లేదు ఇప్పటికైనా చైర్మన్ కటకం రవీందర్ స్మశాన వాటిక పోవు మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేసి అధికారులను పరుగులు పెట్టించాలని అధికారం అనేది ఉన్నప్పుడే వినియోగించుకోవాలి ఆ సమయం లేకుంటే ఆ పదవికి అనార్యుడు అని ప్రజలు అంటున్నారు
ఇక ఎనిమిదవ వార్డులో ఉన్న స్మశాన వాటిక కాంగ్రెస్ పార్టీ పల్లికొండ గంగాధర్ దీనిపై చర్య తీసుకోవాలని అధికారులను పరుగులు పెట్టించాలని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

భగత్ సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





రాయికల్ మండలం సెప్టెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్) జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. స్వాతంత్ర్య సమరంలో చిన్న వయసులోనే భగత్ సింగ్ చూపిన నిబద్ధత, దేశభక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అరవింద్, భానుతేజ, సన్నీ, నాయకులు శేఖర్, పవన్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైతాపూర్ దుర్గమ్మ ఆలయం వద్ద బోర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్ మండలం సెప్టెంబర్ 28(రిపబ్లిక్ న్యూస్)
జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని రాయికల్ మండలం మైతాపూర్ గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. దుర్గాదేవి దేవాలయం వద్ద భక్తులకు నీటి సౌకర్యంకొరకు రైతువేదిక వద్ద బోర్ మోటార్లు మంజూరు చేయాలి అని కోరగా వెంటనే మంజూరు ఇచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజల కృతజ్ఞతలుతెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తలారి రాజేష్ ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి కోల నారాయణ లక్ష్మణ్ బాబు పాల్గొన్నారు

శ్రీ చెన్నకేశవనాథ త్రికుటాలయం శిల్పకళావైభవానికి ప్రతీక

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఆలయానికి తగిన వసతుల కొరకై నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తా: ఎమ్మెల్యే సంజయ్ కుమార్



రాయికల్ మండలం సెప్టెంబర్,28 (రిపబ్లిక్ న్యూస్)
720 సంవత్సరాల క్రితం నిర్మించిన కాకతీయ కాలంనాటి శ్రీచెన్నకేశవనాథ త్రికుటాలయం తెలంగాణ ఆధ్యాత్మిక,చారిత్రక సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక యని జగిత్యాల జిల్లాఅదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్, జగిత్యాల శాసనసభ్యులు డా: ఎం.సంజయ్ కుమార్ లు సంయుక్తంగా తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రాయికల్ పట్టణం లోని శ్రీ చెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర స్వామి గుడికోట రాయికల్ లో జగిత్యాల పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రాయికల్ మున్సిపల్ పర్యవేక్షణలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా:ఎం.సంజయ్ కుమార్, జగిత్యాలజిల్లా అదనపు కలెక్టర్ బి.రాజాగౌడ్ లు ముందుగా ఆలయంలోని శ్రీ పంచముఖలింగేశ్వర, శ్రీదేవి భూదేవి సామెత వెంకటేశ్వరస్వామి ,సూర్యనారాయణ స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మంటపంలో ఏర్పాటు చేసిన పర్యాటకదినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ లు జ్యోతిప్రజ్వలన చేసిన , తర్వాత సభాసమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం శాలివాహన శకం 11వ శతాబ్దం చాళుక్యుల కాలంలో ప్రారంభమైన ఈ ఆలయం 1304వ సంవత్సరం కాకతీయుల రాజు ప్రతాపరుద్రుడి కాలంలో ఈ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం అభివృద్ధి చెందినదని చారిత్రక వివరాలు పేర్కొంటున్నాయన్నారు.ఈ త్రికుటాలయం తెలంగాణ చారిత్రక,సంస్కృతిక,శిల్పకళా వైభవానికి ప్రతీక. ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా ఈ చారిత్రక ప్రాధాన్యతను మరింత వెలుగులోకి తీసుకువచ్చి ఆలయ పరిసరాలు అభివృద్ధి చేసి రాబోయే తరాలకు ఈ అపూర్వ వారసత్వ సంపదను భద్రపరిచి అందిద్దాం అన్నారు.
ఈ శ్రీచెన్నకేశవనాథ ఆలయ చారిత్రక సంపదను కాపాడాల్సిన బాధ్యత మనందరిదని,ఈ త్రికుటాలయానికి రాయికల్ పట్టణప్రజల అవసరాల నిమిత్తం నిధులు కేటాయించి కార్యక్రమాల కొరకు కోటి రూపాయలతో మంటపాన్ని ఏర్పాటు చేశామన్నారు. పర్యాటక, పురావస్తు శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మాట్లాడి ఆలయానికిఅనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి చేసి గుడికోట త్రికుటాఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీ చెన్నకేశవనాథఆలయ అభివృద్ధికి ఆలయకమిటీ అందజేసిన వినతిపత్రం కు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.
ప్రపంచంలో కొన్నిదేశాలు పర్యాటక రంగంపై ఆధారపడి అభివృద్ధి సాధిస్తున్నాయి. రైసింగ్ తెలంగాణ 2047వ సం:లో భాగంగా 50 వేల కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పురాతన కట్టడాలు కాపాడుతూ పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం జగిత్యాల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ మాట్లాడుతూ రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయం లో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. శ్రీ చెన్నకేశనాథ త్రికూటఆలయం ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రాచీనసంస్కృతిక,శిల్పకళకు నిదర్శనం. ఈ ఆలయ అభివృద్ధికి జగిత్యాలజిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అనుమతి తో పర్యాటక, పురావస్తు శాఖలతో ఆలయానికి అనుగుణంగా ప్రణాళికలు తయారుచేసి అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ కట్కాశీరవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయంలో నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని తెలుపుతూ, వర్షంపడితే ఆలయశీ లోని మూల విరట్ల పై నీరుపడుతుందని అది అది అపవిత్రం కాకుండా పురావస్తు శాఖ వారు అనుమతితో మరమ్ త్తులు చేయాలని మరియు ఆలయానికి వాస్తూ ప్రకారం ప్రహరీగోడ అవసరముందని వాటికి నిధులు కేటాయించి శ్రీ చెన్నకేశవనాథ త్రికూట ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కోరారు. అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల్లో పాల్గొని తెలంగాణ గేయ బృందా నాట్యాలను ప్రదర్శించి పలువురుని ఆకట్టుకున్నారు.జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటకదినోత్సవ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలలో క్రీడాపోటీలు, వ్యాసరచనపోటీలు నిర్వహించి, ఉత్తమప్రతిభ కనబరిచిన 180 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ రాజాగౌడ్ చేతుల మీదుగా ప్రశంసపత్రాలతో మెడల్స్ తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల తహసిల్దార్ ఎస్.నాగార్జున ,ఆత్మ చైర్మన్ కాట్పల్లిగంగారెడ్డి, మునిసిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్యశ్రీధర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ టి.మనోహర్ గౌడ్ ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ హనుమాన్లు జగిత్యాలజిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, డి.వై.ఎస్.ఓ.రవి, వివిధశాఖల అధికారులు,స్థానిక కౌన్సిలర్లు, మండల నలుమూలల నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియు వివిధ మండలాలపాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు నాయకులు,తదితరులు పాల్గొన్నారు

వరసిద్ధి వినాయకుడికి మహానందీశ్వర స్వామి పట్టు వస్త్రాలు



మహానంది, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్)
శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో మహానంది దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ మౌళీశ్వర రెడ్డి, ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, పట్టు వస్త్రాలను తీసుకెళ్లగా కాణిపాకం ఆలయ ఈఓ, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ మేరకు శ్రీ మహానందీశ్వర స్వామి వారి తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈఓ, ఆలయ సిబ్బందికి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి చిత్రపటం అందించడంతో పాటు స్వామివారి ప్రసాదాలు అందించి సత్కరించారు.









ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ప్రజా సమస్యల ప్రజావేదికలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కారం చూపాలి

పిజిఆర్ఎస్‌కు 299 దరఖాస్తులు

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 28 (రిపబ్లిక్ న్యూస్)
రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత పరిష్కారం చూస్తూ అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ద్వారా 299 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అధికారుల పిజిఆర్ఎస్ లాగిన్‌లలో ఇప్పటివరకు పరిశీలించని 135 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. రీఓపెన్ అయిన దరఖాస్తుల్లో ఇంకా 13 అర్జీలు పరిష్కరించాల్సి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రతి అర్జీపై తీసుకున్న చర్యలను పిజిఆర్ఎస్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 158 అర్జీల స్వీకరణ

రెవెన్యూ క్లినిక్స్ ద్వారా జిల్లాలో మొత్తం 158 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించి 3, అడంగల్ సవరణలకు 17, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించి 18, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు





సంబంధించి 25, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించి 53, సర్వే, రీ-సర్వేలకు సంబంధించి 35, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించి 7 దరఖాస్తులు ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్స్‌లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

1) పురపాలక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ షరీఫ్ తన ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమైన నగదును ఉపసంహరణ చేసుకొనుటకు అవకాశం ఇవ్వడం లేదని కేవలం అసలు నగదుపై జమైన వడ్డీ మాత్రమే ఉపసంహరణకు అవకాశం ఇస్తున్నారని, మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ నిధులపై సమగ్ర విచారణ చేపట్టి ప్రావిడెంట్ ఫండ్ ఖాతా నుండి అవసరమ మేరకు నగదు ఉపసంహరణకు అవకాశం కల్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.
2) నంద్యాల మండలం, అయ్యలూరు గ్రామానికి చెందిన నాగప్ప సర్వే నెం.402/1లో 4.23 ఎకరాలు, 403/ఎలో 1.13 ఎకరాలు, 403/బిలోని 0.47 ఎకరాల పొలాన్ని సాగు చేసుకుంటున్నారని, ప్రస్తుతం సదురు భూమి



సర్వీసు ఈనామ్ నుండి తొలగించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.
3) సిరివెళ్ల మండలానికి చెందిన కొల్లి ఓబన్నకు సర్వే నెం.975/2లో 0.25 సెంట్ల భూమి కలదని, సదురు భూమి సబ్ రిజిస్టర్ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా చూపుతోందని విచారణ జరిపి సదురు పొలాన్ని ప్రభుత్వ భూరికార్డుల నుండి తొలగించగలరని జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 138 ఫిర్యాదులు

చట్ట పరిధిలో సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు

జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 138 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు.



ఫిర్యాదులలో కొన్ని: 1).కొలిమిగుండ్ల గ్రామం సర్వే నెంబర్ 75/2కేలో 2.13 సెంట్ల వ్యవసాయ భూమి మా పూర్వీకుల నుండి మాకు సంక్రమించిందని సదరు భూమిని కాశీపురం గ్రామానికి చెందిన ఏసన్న శేఖర్ వారు అక్రమంగా ఆన్లైన్లో ఎక్కించుకొని, మా పొలంలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్ తో పొలం దున్నుతున్నారని, మా పొలంలోకి మేము వెళ్లకుండా ఆటంకం కలుగజేస్తున్నారు. కావున మాయందు దయవుంచి మాకు న్యాయం చేయండని కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన రామచంద్రుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.2).నాకు ఐ ఫోన్ కావాలని సెల్ పాయింట్ రాజేష్ కు చెప్పగా దాని ఖరీదు 80,000 అవుతుందని చెప్పాడు దానికి అడ్వాన్స్ 50,000/-ఇస్తే తెప్పిస్తానని చెప్పడంతో 50,000/-ఫోన్ పే ద్వారా చెల్లించాను కానీ ఇంతవరకు ఫోను తెప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నన్ను మోసం చేసినాడని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన ఖాజా మొహిద్దిన్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 3).కొత్తపల్లి గ్రామం సర్వే నెంబర్ 1316 / 2 లో 47 సెంట్ల భూమిని 20 లక్షలకు అమ్ముతానని నా వద్ద నుండి నాలుగు లక్షలు డబ్బులు తీసుకుని మిగిలిన 16 లక్షలు ఇచ్చి పొలం రిజిస్ట్రేషన్ చేయమంటే చేయడం లేదని నాలుగు లక్షలు తిరిగి ఇవ్వడం లేదని, నాపై దయవుంచి నాకు న్యాయం చేయండని కొత్తపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

దాడి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు -ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి

నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్): గత నెల 8వ తేదీన ఆత్మకూర్ బస్టాండ్ సమీపంలోని త్రివేణి బార్‌లో జరిగిన గొడవకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి వెల్లడించారు. అరెస్ట్ అయిన వారిని ఇమ్రాన్, ఈశ్వర్‌లుగా గుర్తించారు. నిందితులు ఇద్దరూ సల్మాన్ రాజు అనే వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేపట్టి సోమవారం వారిని అరెస్ట్ చేశారు. విచారణలో ఇమ్రాన్‌పై నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీట్ ఉన్నట్లు తేలిందని పోలీస్ అధికారి తెలిపారు.



పోలీసుల హెచ్చరిక: సమాజంలో రౌడీషీటర్లు, ఇతర నేరస్థులు చట్టానికి కట్టుబడి, మర్యాదగా జీవించాలని పోలీసులు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించే వారిపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

ఆరోగ్యకరమైన గుండె కోసం మెడికవర్ హాస్పిటల్‌లో 'లవ్ యువర్ హార్ట్ 2.0' వాకథాన్

బెంగళూరు సెప్టెంబర్ 28(రిపబ్లిక్ న్యూస్) : ప్రపంచ హార్ట్ దినోత్సవంలో భాగంగా, హార్ట్ ఆరోగ్యంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు బెంగళూరులోని మెడికవర్ హాస్పిటల్, తమ ప్రాంగణంలో 'మెడికవర్ లవ్ యువర్ హార్ట్ 2.0 వాక్ ఫర్ ఎ హెల్దియర్ హార్ట్' వాకథాన్‌ను నిర్వహించింది.ఈ వాకథాన్ మెడికవర్ హాస్పిటల్ నుండి ప్రారంభమై నెక్సస్ శాంతనికేతన్ మాల్ వరకు కొనసాగింది. మెడికవర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది కార్యకర్తలు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, క్రమం తప్పకుండా నడవడం, శారీరక శ్రమ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రికి చెందిన సీనియర్ వైద్యులు, వైట్‌ఫీల్డ్ మరియు హూడీ ప్రాంతాలలోని పలు అపార్ట్‌మెంట్ల నివాసితులు, వివిధ సంస్థలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ రీజినల్ డైరెక్టర్ సిద్ధ



రెడ్డి మాట్లాడుతూ,"హార్ట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, ఆరోగ్యకరమైన జీవనశైలి మన దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉండాలి. హార్ట్ ఆరోగ్యానికి క్రమం తప్పని నడక, శారీరక శ్రమ, మంచి ఆహారం, ఒత్తిడి నియంత్రణ, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు చాలా ముఖ్యం. 'మెడికవర్ లవ్ యువర్ హార్ట్ 2.0' వాకథాన్ ద్వారా, మేము ప్రజలలో హార్ట్ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నాము మరియు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం చురుకైన చర్య తీసుకోవాలనే సందేశాన్ని ఇస్తున్నాము," అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత అంధుల క్రికెట్ జట్టు కోచ్ డాక్టర్ పాట్రిక్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ,"క్రీడలు మరియు శారీరక కార్యకలాపాలు కేవలం శరీరాన్నే కాకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడానికి సహాయపడతాయి. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో నడక వంటి ఒక సాధారణ శారీరక కార్యకలాపాన్ని అలవాటు చేసుకోవడం సాధ్యమే. ఆరోగ్యకరమైన హార్ట్ కోసం ప్రజలు చురుకైన జీవనశైలిని అలవర్చుకోవాలి. ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి మెడికవర్ హాస్పిటల్ నిర్వహిస్తున్న ఈ వాకథాన్ ఒక మంచి ప్రయత్నం," అని అన్నారు.
ఈ వాకథాన్‌లో పాల్గొన్నవారు "నడవండి ⊂ అవగాహన పెంచండి ⊂ మీ గుండెను కాపాడుకోండి" అనే సందేశాన్ని వ్యాప్తి చేశారు.గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమమైన శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన ఆహారం, ధూమపానం మానుకోవడం, రక్తపోటు, రక్తంలో చక్కెర మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడం, అవసరమైనప్పుడు వైద్య సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

52 వార్డులకు 217 తుది పోలింగ్ కేంద్రాలు

పోస్టర్ విడుదల చేసిన కమిషనర్ శేషన్న



నంద్యాల క్రైం, సెప్టెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల పురపాలక సంఘం పరిధిలోని 52 వార్డులకు సంబంధించి 217 తుది పోలింగ్ కేంద్రాల జాబితాను మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పోస్టర్ రూపంలో విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జాబితాను ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వివరాలు మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, జిల్లా కోర్టు, మున్సిపల్ మేజిస్ట్రేట్ కోర్టు, ప్రధాన తపాలా కార్యాలయం, రైల్వే స్టేషన్ ఉప తపాలా కార్యాలయం, పోలీస్ కార్యాలయం, పబ్లిక్ గ్రంథాలయాలు, లీడ్ బ్యాంక్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించినట్లు కమిషనర్ తెలిపారు.

పండుగ పనులు వెంటనే ప్రారంభించాలి

అక్టోబర్ 1న పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 28)
పల్లె పండుగ3.0లో భాగంగా మంజూరైన అభివృద్ధి పనులను అన్ని నియోజకవర్గాలు, మండలాలు, గ్రామ పంచాయతీల్లో వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి పీజీఆర్ఎస్, గృహ నిర్మాణం, జలధారజలహారతి, సివిల్ రైట్స్ డే, పల్లె పండుగ3.0 తదితర అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.
పల్లె పండుగ3.0 పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సెప్టెంబర్ 29న ప్రారంభించనున్న నేపథ్యంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లు, క్యాటిల్ షెడ్లు తదితర మెటీరియల్ కాంపోనెంట్ పనులను వెంటనే గ్రౌండింగ్ చేసి నిర్ణీత గడువులో ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. జలధారజలహారతి కింద ఇప్పటికే గ్రౌండింగ్ చేసిన పనులను వేగంగా పూర్తి చేయాలని, వి.బి.జి. రామ్‌జీ పథకం కింద కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పెన్షన్ పంపిణీలో నిర్లక్ష్యానికి చర్యలు

అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెన్షన్ పంపిణీ రోజున స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది విధులకు తప్పనిసరిగా హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందేలా చూడాలని ఎంపీడీఓలను ఆదేశించారు. విధులకు గైర్హాజరై లబ్ధిదారులకు పెన్షన్లు అందకుండా చేస్తే నిబంధనల మేరకు కఠిన, క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పీజీఆర్ఎస్‌పై ప్రత్యేక దృష్టి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువులో పరిష్కరించడంతో పాటు



సీఎంఓ, పీజీఆర్ఎస్ గ్రూపులో వచ్చే సూచనలు, సందేశాలపై తక్షణమే స్పందించాలన్నారు. ప్రీ-ఆడిట్‌లో పదేపదే ఒకే రకమైన లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
పీజీఆర్ఎస్‌లో అందే ప్రతి పిటిషన్‌ను జిల్లా అధికారులు రోజువారీగా పర్యవేక్షించి సకాలంలో పరిష్కరించాలని, ఇకపై సాధారణ ఎండార్స్‌మెంట్ రూపంలో కాకుండా రిపోర్టు రూపంలో సమాధానం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత హెచ్ఓడీ పరిశీలించి ఆమోదించిన తర్వాతే పిటిషనర్‌కు తుది సమాధానం పంపాలని, కింది స్థాయి సిబ్బంది ద్వారా సమాధానాలు ఇప్పించడం సరికాదన్నారు. సంబంధిత గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ ఉన్న అధికారి స్వయంగా స్పందించాలని సూచించారు.
మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో తాగునీటి సరఫరాకు మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని, పట్టణాల్లో ఇంటింటికీ వ్యర్థాల సేకరణను ప్రస్తుతమున్న 96 శాతం నుంచి 97 శాతానికి పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులను గుర్తించి, అర్హత మేరకు మంజూరు చేయాలన్నారు.
రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని సమ్మర్ డ్రింకింగ్ వాటర్ యాక్షన్ ప్లాన్‌ను ఎస్ఓపీ ఆధారంగా పర్యవేక్షించాలని, కాపు భవన్‌కు కేటాయించిన భూమిలో భవన నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.

పారిశ్రామిక, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో కొత్త పారిశ్రామిక, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను గుర్తించి ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సబ్‌స్టేషన్లకు అవసరమైన భూముల కేటాయింపులను వేగవంతం చేయాలని, ప్రైవేటు సంస్థల్లో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటును మరింత విస్తరించాలని ఆదేశించారు.
వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఫ్యామిలీ సంజీవని, రక్త పరీక్షలు, మాతాశిశు మరణాల నిష్పత్తి (ఎంఎంఆర్) వంటి అంశాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు.

పీఎంఎఫ్ఎంఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

పీఎంఎఫ్ఎంఈ కింద నిర్దేశించిన 120 లక్ష్యానికి అనుగుణంగా దరఖాస్తులు, మంజూరీలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు 66 ప్రతిపాదనలు సమర్పించగా 43 మంజూరైనట్లు అధికారులు వివరించారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
బీసీ సంక్షేమ శాఖ పరిధిలో కాంపౌండ్ వాల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనలను త్వరగా పూర్తి చేయాలని, హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమంలో పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధతో పెండింగ్ అంశాలను పరిష్కరించాలని కలెక్టర్ డా. ఏ. సిరి సూచించారు.
వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డీఆర్వో సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ నరసింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి దీప్తి, సీపీఓ భారతి తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):- డిమాండ్ల సాధనలో వీఆర్ఏలు రాజీలేని పోరాటం చేస్తున్నారు. రెండు వారలైనా వెనక్కి తగ్గడం లేదు. బండి ఆత్మకూరు మండలంలోని రెవెన్యూ సహాయకులు 13 వరోజు విధులు బహిష్కరించి సమ్మె కొనసాగించారు.వారు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 13 వ రోజుకు చేరుకుంది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు సమ్మెలో కూర్చొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో గుర్తుకు వచ్చిన రెవెన్యూ సహాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వేతన పెంపు, పదోన్నతులు, ఇలా తాము ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరి తమ బతుకులు ఎలా సాగించాలంటూ వారు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఒట్టి హామీలతో మా కడుపులు నిండవని, మా కుటుంబాలు బ్రతకాలంటే న్యాయమైన వేతనం, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని వీఆర్ఏల ప్రతినిధులు పెద్దన్న, నారాయణ, శేషులు డిమాండ్ చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లోనే తాము నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని వీఆర్ఏల జేఏసీ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేదంటే నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com